# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








ఆదిలాబాద్, హైదరాబాద్ శనివారం, 15 సెప్టెంబర్ 2024 సంపుటి: 17 సంచిక: 130 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం ,భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:22 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

ఇంతకాలం విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి

అప్రకటిత కర్ఫ్యూల కాలం ముగిసింది

వారసత్వ రాజకీయాలు కాశ్మీర్‌ను దెబ్బతీసాయి

కొత్త నాయకత్వంతోనే కాశ్మీర్ అభివృద్ధి

హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం

ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



చండీఘడ్/శ్రీనగర్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. కాశ్మీర్, హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేపట్టారు. తొలిసారి దోడా జిల్లాలో పర్యటించారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన జమ్మూకశ్మీర్‌ను

మిగతా 2లో..

## ఆధార్ ఉచిత నమోదు 14 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): ఆధార్ ఉచిత అప్‌డేట్ అవకాశం మళ్లీ పొడిగించారు. ఉచితంగా ఆధార్ కార్డుల్లోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకూ గడువు పెంచుతున్నట్లు వెల్లడించింది.

మిగతా 2లో..

## భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది

ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం

సిఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు

ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సిఎం భట్టి

మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సంబంధం

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



కరీంనగర్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని



గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత.

మిగతా 2లో..

## వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం బాధ్యతలు

అభినందించిన మంత్రి పొన్నం తదితరులు



హైదరాబాద్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఉద్యానవన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాస రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి, రాష్ట్రాని రైతే వెన్నుముక... అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వం,

మిగతా 2లో..

## ముగిసిన సీతారాం ఏచూరి తుదివీడ్కోలు

పలువురు ప్రముఖుల నివాళి. అనంతరం ర్యాలీ

దివంగత నేతకు లెఫ్ట్ నేతల నివాళి

నివాళి అర్పించిన సోనియా, తదితర నేతలు

ఎయిమ్స్ పరిశోధనలకు భౌతిక కాయం అప్పగింత



న్యూఢిల్లీ, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): కామ్రేడ్ సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులు వైద్య పరిశోధన కోసం ఆయన భౌతికకాయాన్ని దానం చేశారు. దీనికి సంబంధించిన పత్రాలపై వారు సంతకం చేసి, సీతారాం భౌతిక కాయాన్ని ఎయిమ్స్ హాస్పిటల్ కు అప్పగించారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయం తిరిగి ఎయిమ్స్ కి చేరుకున్నది. ఎయిమ్స్ వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు సీతారాం ఏచూరికి ఆఖరి సల్యూట్ చేసి కన్నీటి వీడ్కోలు పలికారు. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి

మిగతా 12లో..

## అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

పాడిని హౌజ్‌అరెస్ట్ చేయించి దాడిచేశారు

దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి

వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు

అన్నివర్గాలను మోసంచేస్తున్న రేవంత్ రెడ్డి

కాళ్లుపట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ డిమాండ్

ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల పక్రియకు బ్రేకులు

ఇంకెంతకాలం ప్రతిష్టంభన కొనసాగిస్తారు

సొంత రాష్ట్ర విద్యార్థులను నాన్‌లోకల్ చేస్తారా?

ప్రభుత్వానికి మాజీమంత్రి కేటీఆర్ సూటిప్రశ్న



హైదరాబాద్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను

మిగతా 2లో..

## గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై దృష్టి

గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం

ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల వినతులకు సెల్

మంత్రి పొన్నం అధ్యక్షతన సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్14 (ప్రజాజ్యోతి): గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం

మిగతా 12లో..

## 20న తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్, సెప్టెంబర్14 (ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈ నెల 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన

మిగతా 12లో..

## హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ద సంస్థనే

టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు

త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది

కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పని చేస్తుందని

మిగతా 12లో..

## దిగుమతి సుంకం పెంపు

పామాయిల్ రైతులకు భారీ ఊరట

ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంపు

హైదరాబాద్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి): తెలంగాణ పామాయిల్ రైతులకు భారీ ఊరట లభించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తిపై ముడి పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 పన్ను శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర పామాయిల్ రైతుల తరఫున మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో రైతులు



మిగతా 12లో..




## ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక రాజకీయ పార్టీ బిజెపి

### బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్యాంసుందర్ రావు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

ప్రపంచంలోనే అత్యధిక మంది సభ్యులు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్యాంసుందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి అసెంబ్లీ సభ్యత్వ నమోదును పట్టణంలోని తెలంగాణ తల్లి





విగ్రహం వద్ద ప్రారంభించి మాట్లాడుతూ. నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు విశ్వసించారు కాబట్టి మూడుసార్లు వరుసగా బిజెపికి అవకాశం ఇచ్చారని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచడానికి అన్ని వర్గాల ప్రజలు యువత బిజెపిలో సభ్యత్వం తీసుకొని సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యాపారస్తులు బిజెపిలో సభ్యత్వం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి, కోకన్వీనర్ శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అసెంబ్లీ కో కన్వీనర్ రాజులాల్ యాదవ్, మండల అధ్యక్షులు రామన్న యాదవ్, బుడిమే విజయ్, పాల్గొన్నారు.

## సేవా చేసే గుణమే దైవ మందిరం..

బెల్లంపల్లి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

సేవే చేసే గుణమే దైవమందిరమని జై వినాయక యూత్ మండపం సభ్యులు అన్నారు. శనివారం మండపం వద్ద ఘనంగా కుంకుమ పూజ, అన్నదానం కార్యక్రమం





నిర్వహించి అన్నదానం కు చేయుతనందించిన దాతలను ప్రశంశించారు. దైవ భక్తి తో యూత్ సభ్యులు నవరాత్రుల సందర్భంగా నేటికి ఎనిమిదిరోజులు పూర్తయిన క్రమంలో ఆధ్యాత్మిక ఆనందం వెల్లువిరిసింది, యూత్ సభ్యుల సహకారం, విగ్రహ దాత భక్తి శ్రద్ధల తో చేసిన పూజలతో గ్రామం లో మంచి వాతావరణం నెలకొంది. సాంస్కృతిక సంప్రదాయలను గౌరవిస్తు గణనాథుని స్మరిస్తూ మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం పట్ల ప్రజలు యూత్ సభ్యులని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సెగ్గెం బానేశ్, రాము, ప్రశాంత్, నవీన్, రాజేందర్, అశోక్, రాజేశ్వరి, స్వప్న, ప్రశాంత్, తిరుమల, మనోజ్, సంతోష్ అంజి, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ జలీల్, జడి రాజ్ కుమార్, శ్రీరాముల దేవేందర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ సభ్యుల సన్మానం

దండేపల్లి, ప్రజాజ్యోతి : అల్ ఇండియా అంబేద్కర్ యూవజన సంఘం అధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లభ్ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానంచారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కో కన్వినర్ కొల్లూరి రవికుమార్, దండేపల్లి మండల సెక్రటరీ దూట సాయి కుమార్, కన్వీనర్ వట్కాపురం ప్రశాంత్, ఉపాధ్యక్షులు కోడి రాజేష్, సభ్యులు అక్కల సురేష్, దినేష్, దుర్గాప్రసాద్, సురేష్, నవీన్ కుమార్, విక్రమ్, రాయుడు, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి )

నిర్మల్ పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో ప్రతిష్టించిన కర్ర వినాయక మండపంతో పాటు, బంగల్ పేట్, బుధవార్ పేట్, మంజులాపూర్, ఆదర్శ నగర్, సోఫీ నగర్ లో వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . అనంతరం వినాయక మండప నిర్వాహకులు మహేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఏరియా, అధ్యక్ష కార్యదర్శులు గంధం రవి, పెద్ద లచ్చన్న అన్నారు.



శనివారం రామకృష్ణాపూర్ ఏరియాలోని సివిక్ సిహెచ్ పి రైల్వే సైడ్, కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వేతనాల పెంపుదలపై పోరుబాట కరపత్రలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. దానివలన పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2007 నుండి కనీస వేతనాల జీవోలను సవరించకపోవడమేనని అన్నారు. కేంద్ర



ప్రభుత్వం సైతం 2022 జనవరిలో జీవో ముగిసిన ఇప్పటివరకు కొత్త జీవోను ఇవ్వలేదని, ప్రభుత్వాలు కార్మికుల పక్షాన మొండిగానే వ్యవహరిస్తున్నాయన్నారు. ఎన్నికల అప్పుడు అనేక హామీలు ఇచ్చిన, తీర గెలిచిన తర్వాత కార్మికులకు మొండి చేయనే చూపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కనీస వేతనాలు జీవోలను విడుదల చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిక్, రైల్వే సైడ్ కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

ఉట్నూర్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు



శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ నెల 16న ఉట్నూర్ మండల కేంద్రంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ వినాయక నిమజ్జన సామూహిక శోభాయాత్ర కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. శోభయాత్రకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## దేశం కోసం బిజెపిలో చేరండి

### బిజెపి సభ్యత్వాన్ని జయప్రదం చేయండి

### బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

దేశం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేరాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు అన్నారు. బిజెపి బెల్లంపల్లి నియోజకవర్గ సభ్యత్వ



నమోదు కార్యక్రమాన్ని బెల్లంపల్లి లో ఆయన ప్రారంభించారు. బెల్లంపల్లిలో శనివారం రోజున బిజెపి నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం బిజెపి నీ బలపర్చాలని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీలో చేరి వికసిత భారత్ ను సాకారం చేయాలన్నారు. అందరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ చేసి సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎం ఎల్ ఏ శ్రీదేవి, జిల్లా



కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, ఎస్ సి మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులల్ యాదవ్ , మండల అధ్యక్షులు రామన్న యాదవ్, విజయ్ , అజ్మీరా శ్రీనివాస్, శ్రీనివాస్, కమల, శ్రావణ్, నవీన్ , నర్సింగ్, దీపా రాణి, స్రవంతి, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి ..

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): వినాయక నిమజ్జన వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ గ్రామపంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జన శోభాయాత్రలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా గట్టి బందోబస్త్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంటు విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రజలకు విద్యుత్ తీగలు తగలకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల వద్ద హైమస్ విద్యుత్ దీపాలు అమర్చాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సైతం జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేందర్, సిఐ మొగలి, ఎస్సై మనోహర్, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సాయి' గణేష్ మండపం వద్ద మహా అన్నదానం

### సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు, సేవకులు, కాలనీ ప్రజలు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం మహా అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి



ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు కాగా ట్రస్టు ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విభిన్నమైన వివిధ ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ, తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే నవరాత్రి ఉత్సవాలలో ఒకరోజు అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ సేవకులు, సాయి భక్తులు పాల్గొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్- రాజేశ్వరి, సేవకులు, భక్తులు, రాజకీయ ప్రముఖులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు. ట్రస్ట్ వారు దాతలకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ ఎలక్ట్రికల్స్ సిబ్బందికి, మీడియా వారికి, భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.
ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు. ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ డి మధుకర్, సేవకులు కోలా గోపాల్, అబ్బు విజయ్ శ్రీధర్, శ్రీహరి, దూడం రాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 14 సెప్టెంబర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తో సహా 14 మంది టీచర్లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బజార్ హత్నూర్ మడల్ స్కూల్ లో 12 సంవత్సరాలకు పైగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్ మరియు తోటి టీచర్లకు సన్మాన చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ రంగంలో అందరికీ గురువు కీలకంగా ఉంటారు.
కానీ అన్ని రంగాలలో ఉపాధ్యాయ వృత్తి అనేది అత్యుత్తమ మైనది. సమాజంలో ఉపాధ్యాయులకు దక్కిన గౌరవం మరెవ్వరికీ దక్కదని పేర్కొన్నారు.
వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారు.
ఉపాధ్యాయులు ఏ స్కూల్ వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలి. ఉత్తమ విద్య బోధన తోనే ఉపాధ్యాయులు ప్రత్యేక




గుర్తింపు పొందుతారని తెలియజేశారు. అనేక సందర్భాల్లో మోడల్ స్కూల్ దారి గురించి, ఉపాధ్యాయులు వివిధ సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, ప్రతిసారీ సందర్భానికి చేరుకున్నారు. ఒక వ్యక్తి జీవితంలో టీచర్స్ పోషించే పాత్రను ప్రశంసిస్తూ వారి అద్భుతమైన పనిని అభినందించారు .
మాజీ ఎంపిటిసి సొంటకే గజానంద్ మాట్లాడుతు బజార్ హత్నూర్ మండలానికి గతా 12 సంవత్సరాలు విద్యాబుద్ధులు నేర్పి టీచర్స్ కీ నేను సన్మానం చేయడం నాకు దక్కిన అరుదైన గౌరవం లభించింది అని అన్నారు
విద్యార్థులారా మనకు తల్లిదండ్రుల తర్వాత గురువులే ప్రధానం .... తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. గురువులు ఎప్పుడూ తమ యొక్క విద్యార్థులు చాలా ఉన్నతంగా ఎదగాలనే కోరుకుంటారు. టీచర్స్ మనలోని అజ్ఞానాన్ని తొలగించి, మన జీవితాల్లో వెలుగులు నింపుతారు.
అటువంటి టీచర్స్ ఏక్కడ విధులు నిర్వహించిన టీచర్స్ పిల్లల స్థాయికి తగ్గట్టుగా ఆటపాటలచే సులభంగా అర్ధమయ్యే రీతిలో బోధన చేసి, పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చి దిదుతారు. ఆని నేను ఆశిస్తున్న. పిల్లలకు జీవిత విలువలు నేర్పు తారు, గురువులు దైవసమానులు ఉపాధ్యాయులే జాతినిర్మాతలు వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు, మాజి ఎంపీటీసీ సభ్యునీగా ఈ సన్మాన గ్రహీతలకు మా మండలనికి సేవ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.
విద్యార్థులను తోటి టీచర్ మరియు వచ్చిన మండల కన్వీనర్ మాజి ఎంపీటీసీ, చెర్మెన్ లను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ, "సాధారణ యుగం గడిచేకొద్దీ, ఒక దేశం యొక్క భవిష్యత్తు దాని పిల్లల చేతుల్లో ఉంది మరియు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దగలరు. భారతదేశ విధిని ఆకృతి చేస్తాయి. ఉపాధ్యాయులు మన వృత్తిలో మరియు వ్యాపారంలో విజయం సాధించడంలో సహాయపడటం ద్వారా మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మంచి మానవులుగా, సమాజంలో మంచి సభ్యుడిగా మరియు దేశానికి ఆదర్శవంతమైన పౌరుడిగా మారడానికి అవి మనకు సహాయపడతాయి అని అన్నారు. మీరు కొన్ని సంవత్సరాల నుంచీ మకు ఉన్నా ఆత్మీయతను ఎప్పుడు మర్చిపోలేము. ఇక్కడ వచ్చిన అందరికీ నా తరపున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ స్కూల్ చైర్మన్ జామ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సొంటకే గజానంద్, పందు మురళీ, పెందూర్ ఈశ్వర, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి...

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 14 సెప్టెంబర్

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో.. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం.. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు.. మండల పరిధిలోని పిప్పిరి గ్రామపంచాయతీని .. దత్తత తీసుకోవడాన్ని ఎమ్మార్పీఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తూ.. అలాగే మండల పరిధిలో కనకాయి లిఫ్ట్ ఇరిగేషన్ కు కేటాయించిన సుమారు 45 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి సర్వే పనులను. చెప్పట్టి రైతాంగాన్ని. ఆదుకోవాలి. అంతర్రాష్ట్ర రోడ్ అయినా ఇచ్చోడ నుండి బజార్ హత్నూరు రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించాలి, దేగమా గ్రామ నిర్వాసితులకు న్యాయం చేయాలి అలాగే మండల పరిధిలోని గ్రామాలలో నేలకొన్న అనేక సమస్యలపై.. తమరు స్పందించిన హామీలను త్వర త్వరగా అమలు చేయాలని.. కుప్టి ప్రాజెక్టును పనులను ప్రారంభించాలని. కోరుతున్నాం ఈ విషయంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారు. ప్రత్యేక చొరవ తీసుకొని నియోజవర్గ%శీ% తో పాటూ మండల అభివృద్ధికి. తోడ్పాటును అందించాల్సిందిగా ఎమ్మార్పీఎస్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలోఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు గోటి ముక్కలే మధుకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. గవాలే అనిల్ కుమార్, ప్రభు అయిండ్ల సాయి మాదిగ, రాజు మాదిగ, రాజేశ్వర్, పోషెట్టి, ఏ




రవీందర్, రావి, మణికంఠ, రాకేష్, మహేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన పిల్లల ను ప్రభుత్వం ఆదుకోవాలి

సిరికొండ సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి)

సిరికొండలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలి న పిల్లలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. శని వారం సిరికొండ లోని ఇటీవల మృతి చెందిన దాసరి శ్రీను కు టుంబ సభ్యులను, అనాధ పిల్ల లను



పరామర్శించారు. సిరికొం డ మండల కేంద్రంలోని దళిత సామాజిక వర్గమైన మాదిగకు లానికి చెందిన గ్రామ పంచా యతీ పారిశుధ్య కార్మికుడైన దాసరి శ్రీను దంపతులు ఇద్దరు రెండు నెలల వ్యవధిలో అకాల మరణం చెందడం వల్ల ఇంటి పెద్ద దిక్కులను కోల్పోయి అనా ధ లుగా మిగిలిన ఇద్దరు పిల్లల పరిస్థితి దయ దినాస్థితిలో ఉ న్నదని, ఇలాంటి నేపథ్యంలో ఆ కుటుంబ%శీ% నిత్యం దిన దిన గం డంగా దిక్కుతోచని స్థితిలో ఉ న్న ఈ అనాధ పిల్లలను జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు వీరి సమస్య విషయంలో ప్ర త్యేక చొరవ తీసుకొని తక్షణ స హాయం కింద అనాధలైన వారి కి ప్రభుత్వపరంగా దక్కాల్సిన అవసరాలను అందే విధంగా ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఆదుకొని అండగా ఆత్మస్థైరం నింపాల్సిం దిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మా ర్పీఎస్ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు లు గైక్వాడ్ సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, గోటు ముక్కు ల మధుకర్ మాదిగ, సుంకే అనిల్ మాదిగ, స్థానిక కుల పె ద్దలు కోలపురి గురు మూర్తి, ఒ రగంటి శ్రీను తదిత రులు పా ల్గొన్నారు..

# జ్యోతిరావు పూలే.. గురుకులాల్లో వెట్టి చాకిరి

• కుళ్లిపోయిన అరటి పండ్లు సప్లై
• దొడ్డు బియ్యం నీళ్ల చార్ ఉడికి ఉడకని అన్నం వడ్డింపు
• బీసీ వెల్ఫేర్ అధికారుల పర్యవేక్షణ లోపమే

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

మహాత్మా రావు జ్యోతి పూలే వెల్ఫేర్ బాయ్స్, వెల్ఫార్ గర్ల్స్ గురుకులాల్లో అచ్చంపేటలో జె యం జె స్కూల్ ఆవరణలో ఓ ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న జ్యోతిరావు పూలే గురుకులంలో పిల్లలతో వెట్టిచాకిరి చేస్తున్న సంఘటన చోటు చేసుకుంది. ఇదిలా ఉండగా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని అనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులపై లక్షల్లో ఖర్చు పెట్టి, విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సంకల్పంతో లక్షల రూపాయలు ఖర్చుతో పాటు నూతన భవనాలు విశాలమైన డార్మెంటరీలు అన్ని మౌలిక వసతులు కల్పించిన, కొన్నిచోట్ల అద్దె భవనాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలు నిర్వహిస్తున్న విషయం విధితమే.. కాగా వెనుకబడిన తరగతుల విద్యార్థులపై ప్రభుత్వం లక్షలు వేచిస్తున్న సంబంధిత వెల్ఫేర్ అధికారుల



పర్యవేక్షణ లోపం వల్ల ఉపయోగం లేకుండా మారిందని పిల్లల తల్లిదండ్రుల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి

కుళ్ళిపోయిన అరటి పండ్ల పంపిణీ

అచ్చంపేటలో ప్రవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న, వెల్ఫార్ బాలికల మరియు బాయ్స్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో వారంలో రెండుసార్లు గుడ్లు పండ్లు మెనూలో ఇవ్వాల్సి ఉఒడుగా, వార్డెన్ నిర్లక్ష్యంతో పాటు టెండర్లు దక్కించుకున్న సప్లై చేసే వ్యక్తులు ఇష్టానుసారంగా గుడ్లు, కుళ్లిపోయిన అరటి పండ్లు సప్లై చేస్తూ, అరటి పండ్లు చిన్న సైజు పరిణామంతో పాటు కుళ్ళిపోయిన పండ్లు విద్యార్థినులకు ఇస్తూ, దాటవేత ధోరణి అవలంబిస్తున్న వార్డెన్ ఇలాంటి ఫ్రూట్స్ విద్యార్థినీలు తినడం ద్వారా అనారోగ్యం పాలు అవడం తథ్యం.. తద్వారా సప్లై చేస్తే టెండర్ దారుని పేరు బ్లాక్ లిస్టులో పెట్టి నాణ్యత ప్రమాణాలతో సప్లై చేసే కొత్త టెండర్దారులకు, అవకాశం ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఎక్కడ..?

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని లక్ష్యంతో ఎన్నో లక్షలు వెచ్చించి విద్యార్థులకు సన్నబియ్యంతో వడ్డించాలని సన్న బియ్యం సప్లై చేయగా.. కొందరి స్వార్థంతో బియ్యం సప్లై చేసే క్రమంలో సివిల్ సప్లై గోదాంలో అక్రమాలు జరుగుతున్నాయని



ఆరోపణలు అనేకంగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు లావు అన్నంతో పాటు నీళ్ల చారు ఏదో ఒక కర్రీ పెట్టి మామ అనిపించడంతోపాటు మెనూ పాటించడం లేదని విద్యార్థుల, విద్యార్థినిల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తద్వారా సంబంధిత అధికారులు పర్యవేక్షించి గురుకులాల్లో విద్యార్థులకు సన్న బియ్యం పెట్టే విధంగా చర్యలు చేపట్టాలి

మటన్ ఒక ముక్క చికెన్ ఒక ముక్క

మహాత్మా జ్యోతిరావు వసతి గృహంలో మటన్ చికెన్ వడ్డించే క్రమంలో.. వార్డెన్లు నియమ నిబంధనలు పాటించకుండా ప్రతి విద్యార్థికి మటన్ వడ్డించేటప్పుడు 100 గ్రాముల మటన్ ఒక విద్యార్థికి ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా ప్రతి విద్యార్థికి ఒక ముక్క చికెన్ వేసి దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు.

నెలలో గురుకులంలో నాలుగు వారాలు చికెన్ పెట్టే క్రమంలో కూడా 100 గ్రాములు విద్యార్థులకు పెట్టకుండా ఒక ముక్క చికెన్ వేసి కొంత కర్రీ వేయడం జరుగుతుందని విద్యార్థినీల తల్లిదండ్రులు నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి

విద్యార్థులతో వెట్టి చాకిరి

మధ్యాహ్న భోజనం సమయంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల అచ్చంపేట బాయ్స్ తో విద్యార్థులతో గిన్నెలు మోపిస్తూ, విద్యార్థులు కనిపించడం గామన్హా హరం, గురుకులంలో నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నా కూడా విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడంలో మతలబు ఏమిటని పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి తద్వారా సంబంధిత వెనుకబడిన గురుకులాల ఆర్సీఓ అధికారి ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా నివారించే బాధ్యత అధికారులకు లేదా అని ఆరోపణలు అనేకంగానే వినిపిస్తున్నాయి

## సీతారం ఏచూరి గారికి కోవత్తులతో ఘనాన్నివ్వాలి

(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 14 వంగూరు

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల నాయకులు వంగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జన%శీ% మెచ్చిన నేత ప్రజ్ఞాశాలి



మార్క్సిస్టు మేధావి రాజకీయ విశ్లేషకులు రాజకీయ పార్టీలకు దిశా నిర్దేశం మార్గం చూపిన మహోన్నాథుడు కష్టజీవుల రాజ్యం కోసం నిరంతరం పరితపించిన సిపిఎం ఉద్యమ నేత సీతారాం ఏచూరికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని దేశ ప్రజలకు అంకిత మిచారు వారికి విప్లవ జోహార్లుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు చింతా ఆంజనేయులు వంగూరు మండల కార్యదర్శి బి బాలస్వామి మండల కమిటీ సభ్యులు బి శివరాములు వివో ఎలా సంఘం మండల అధ్యక్షులు బి రామస్వామి జి శ్రీనివాసులు డిండి బాలస్వామి రైతు సంఘం నాయకులు పి యాదయ్య మురళి లింగయ్య కార్మిక నాయకులు గడ్డం చంద్రయ్య రవి జగన్ నందు రమేష్ రజక సంఘం నాయకులు లట్టుపల్లి సాయిలు బండపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన సి.చంద్రప్ప

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్14:సీఎం రిలీఫ్ అండ్ పేదలకు ఎంతో ఆసరాగా ఉందని చంద్రప్ప అన్నారు.రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో మేలు



జరుగుతుందని తెలిపారు.శనివారం రోజు మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామనికి చెందిన వడ్ల గోపాల్ కు సీఎం సహాయ నిధి నుండి వచ్చిన రూ.45,000 రూపాయల చెక్కును మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తొందరగా రావడానికి సహకరించిన తిరుపతి రెడ్డికి మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీములు కే.లాలప్ప చిన్న లాలప్ప,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

### -స్థానిక సంస్థల ఎన్నికలో గ్రామ గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయం: బి.కొండయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):

దేశంలో నరేంద్ర మోడీ పాలనను మెచ్చి గ్రామ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బి.కొండయ్య బిజెపి కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆసక్తి చూపిస్తున్నారని,జాతీయ మరియు రాష్ట్ర బిజెపి పార్టీ శాఖ పిలుపు మేరకు ప్రతి బూత్ లో పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు చేయించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో మెజారిటీ





గ్రామాలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిజెపి పార్టీలో సభ్యత్వం పొందుతున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య ఆయన అన్నారు. శనివారం బిజెపి జాతీయ మరియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మాద్వార్ గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు ప్రజలు దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనను మెచ్చి అర్థం చేసుకొని భారతదేశ ప్రజలు బాగుండాలంటే మోడీ పాలననే కావాలంటూ స్వచ్ఛందంగా ప్రజల ముందుకు వచ్చి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం పొందుతున్నారని ఆయన అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలోనే కాకుండా క్షేత్ర స్థాయిలో జరగాలి అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. గ్రామ గ్రామాన ప్రజలు బిజెపి సభ్యత్వం కోసం స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలిచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలసి వందకు పైగా మందిని వారి వారి మొబైల్ ద్వారా ఆన్లైన్లో బిజెపి పార్టీ సభ్యత్వం చేయించారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి,శ్రీనివాస్ రెడ్డి,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పోషణ అభియాన్ మహోత్సవం

(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 14 వంగూరు

పోషణ అభియాన్ మాసోత్సవం సందర్భంగా ఈరోజు మన వంగూరు మండలములోని తిప్పారెడ్డి పల్లి గ్రామములోని



అంగన్వాడీ కేంద్రములో గర్భిణీ స్త్రీలు తల్లులు మరియు కిషోర బాలికలకు అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు అనీమియా అనగా రక్తహీనత రాకుండా పౌష్టికాహార లేమి వల్ల కలిగే ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా ప్రభుత్వము అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సమతుల పౌష్టికాహారము మరియు చిరు ధాన్యాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పద్మ, ఏ ఎన్ ఎం వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్ లలితమ్మ మరియు ఆశా కార్యకర్త లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్

నాగర్ కర్నూల్
ప్రజా జ్యోతి 14 సెప్టెంబర్ :

నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం ఆ వంచ గ్రామంలోని లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరామర్శించి లక్ష్మారెడ్డి సతీమణి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం కుటుంబ సభ్యులతో,పిల్లలతో మాట్లాడుతూ తల్లి లేని లోటు తీర్చలేదని ఈ కష్ట సమయంలో మనోధైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు.కేటీఆర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి ని పరామర్శించారు.

## సమాజంలో కనిపించే దేవుళ్ళు మన గురువులు

### -లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను

నాగర్ కర్నూల్
ప్రజా జ్యోతి-14 సెప్టెంబర్:

సమాజంలో కనిపించే దేవుళ్ళు మన గురువులని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీను అన్నారు.శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నాగోల్ లోని పి.బి.ఆర్ కన్వెన్షన్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 ఏ ఆధ్వర్యంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మన తలరాత రాసేది బ్రహ్మదేవుడు అయితే మన జీవితాన్ని తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులని అటువంటి ఉపాధ్యాయులను సత్కరించి,సన్మానం చేయడం మన లయన్స్ క్లబ్ కి ఎంతో గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 80 క్లబ్బుల నుంచి 150 మంది గురువులను శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నుండి ఉత్తమ ఉపాధ్యాయులు గా కే.వెంకటలక్ష్మి,బుసిరెడ్డి శ్రీదేవి లను ఉత్తమ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు,వైస్ గవర్నర్ డాక్టర్ మహేందర్ రెడ్డి,రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను




చేతుల మీదుగా సన్మానం చేసి మెమెంటోలను అందించారు.ఈ సందర్భంగా తెప్ప శ్రీను మాట్లాడుతూ గురువులను సన్మానం చేసుకోవడం చాలా మంచి కార్యక్రమమని తల్లి తండ్రి తర్వాత గురువులదే ప్రథమ స్థానం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ రెడ్డి,జోన్ చైర్మన్ శివ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జ్ఞానేశ్వర స్వామికి అభిషేకాలు

నాగర్ కర్నూల్
ప్రజా జ్యోతి 14 సెప్టెంబర్:

బిజినపల్లి మండల పరిధిలోని నందే వడ్డేమాన్ గ్రామంలో భాద్రపద మాసం కృష్ణపక్షం ఏకాదశి శనివారం శ్రీ పార్థసప్త



జేష్ఠ మాత సమేత శనేశ్వర స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు గర్వమట్టం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక దిన అభిషేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ బ్రహ్మ సూత్రం గల పరమశివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని, భక్తులు స్వామిని నువ్వుల నూనె,జిల్లెడు పూలు, జిల్లేడు ఆకులతో స్వామిని పూజించారు.అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమ శివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలతో పాటు గణపతి నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి గోపాలరావు,కమిటీ సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్,పుల్లయ్య,అర్చకులు గర్వ మఠం శాంతి కుమారు,ఉమామహేశ్వర్,జయంత్,గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న నవరాత్రులు

నాగర్ కర్నూల్
ప్రజా జ్యోతి-14 సెప్టెంబర్ :


నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గణపతి నవ రాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు వివిధ కాలనీలలో మహిళలు యువత భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ కల్పన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1 లో శివశక్తి యూత్,బజరంగ్ మండపాలవద్ద పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు.హౌసింగ్ బోర్డ్ కాలనీలో రెబల్స్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు సుభాష్ గౌడ్ తెలిపారు,బజరంగ్ దళ్ వినాయక మండపం వద్ద పూజారి గోమఠం మురళీమోహన్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరుగుతున్నాయి.మున్సిపల్ వైస్ చైర్మన్ బాబురావు,జట్టి ధర్మరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం కాలనీ వాసులు మహిళలు చిన్నారులు ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు ఆటలు,పాటలు,కోలాటలు నిర్వహించారు.



## గ్రామాల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ ఊట్కూర్ మండలం చిన్న పొర్ల, ఎడవెల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా




ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయల ఎల్.పి.జి సిలిండర్ కు ఎంపిక చేసిన మహిళ లబ్ధిదారులకు మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రోసిడింగ్ కాపీలను అందజేసి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకు మహాలక్ష్మి పథకాన్ని రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించుకోవడం జరిగిందని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. గ్యాస్ సబ్సిడీ డబ్బులను కేవలం 4 రోజులలో గ్యాస్ లింక్ చేసిన అకౌంట్ లో జమ చేస్తుందన్నారు. అంతేకాకుండా చిన్న పొర్ల,ఎడవెల్లి గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తుంది. గడచిన ఈ కొద్ది కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్స్ వరకు కరెంట్, అర్హులైన రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 7.80 క్వింటాళ్ల అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎండి అబ్దుల్ అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాలలో నుండి సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచినట్లు తెలుసుకున్న ఊట్కూరు పోలీసులు అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచిన ఇంటిపై దాడులు నిర్వహించి 7.80 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సంబంధిత డిటి పంచనమానంతరం ఎండి అబ్దుల్ అని వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా ప్రజల నుండి తక్కువ రేటుతో రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమంగా నిల్వ ఉంచిన రవాణా చేసిన అతి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఊట్కూర్ ఎస్ఐ కృష్ణంరాజు హెచ్చరించారు.



## కేసముద్రం మండలం ను మున్సిపాలిటీ గా చేయవద్దు

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్

కేసముద్రం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):
కేసముద్రం మండలం ను మున్సిపాలిటీ గా ఏర్పాటుచేసే ఆలోచనను జిల్లా అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు విరమించుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం కేసముద్రం మండల కేంద్రం లో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా మండల కేంద్రంలోని ప్రజలందరూ కూడా కేసముద్రం మండలాన్ని అతి త్వరలో మున్సిపాలిటీగా ఏర్పాటు చేయబోతున్నారు అని అంటూ స్థానికంగా చర్చించుకోవడం జరుగుతుందని ఇలాంటి పరిణామం మండల కేంద్రం ప్రజలందరికీ ఇబ్బందికర పరిణామంగా మారుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కేసముద్రం మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలందరూ నిరుపేద మధ్యతరగతి వర్గానికి చెందిన వారేనని మున్సిపాలిటీగా మారే ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తూ దినసరి కూలీ పనులు చేస్తూ ఉపాధి పొందే 60% ప్రజలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా పోయే ప్రమాదం వున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దీని వల్ల వారి జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కేసముద్రం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేస్తే రైతులు వ్యవసాయం చేయడం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారే పరిస్థితి ని ప్రజా ప్రభుత్వం తీసుకురావద్దని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులందరూ కూడా కేసముద్రం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేసే ఆలోచనను విరమించుకొని మండల కేంద్రంగానే కొనసాగించాలని అన్నారు. మున్సిపాలిటీగా మారితే కొందరు రాజకీయ స్వార్థపరులకే లబ్ది చేకూరుతుంది తప్ప రెక్కాడితే డొక్కాడని నిరుపేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిన తర్వాతనే మున్సిపాలిటీ అంశంపై అధికారులు ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకోవాలని ఆయన ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## స్నేహితుని వైద్యం కోసం ఆర్థిక సహాయం

### 54 మంది కలిసి రూ.40వేలు సేకరణ

కేసముద్రం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): కేసముద్రం మండలం ధన్నసరి



గ్రామానికి చెందిన గోపాల వెంకట్ రెడ్డి వైద్యం కోసం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ 1994-95 క్లాస్మేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. గోపాల వెంకటరెడ్డి తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం 54 మంది స్నేహితుల నుండి మూడు రోజుల్లో విరాళాలను సేకరించి, ఈ సహాయాన్ని అందించినట్లు 1994-95 క్లాస్మేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మదూరి దినేష్ తెలిపారు. అడగగానే వెంటనే స్పందించి మిత్రునికి సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన స్నేహితులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1994-95 క్లాస్మేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్, బాణాల రఘు, ముంజ బిక్షపతి, కొండబోయిన శ్రీను, తాళ్ళపల్లి విద్యాసాగర్, తోడేటి మల్లేష్ యాదవ్, మంకు యాకూబ్ రెడ్డి, రేసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో హరిచంద్ నాయక్ మార్క్...

**- బొడ్రాయి వద్ద వినాయకుడికి సొంత ఖర్చుతో మండపం ఏర్పాటు**
**- బొడ్రాయి వద్ద మహా అన్న దాన కార్యక్రమం**
**- శాశ్వత దాతగా నిలిచిన హరిచంద్ నాయక్**



ఇనుగుర్తి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి): మండలంలోని బొడ్రాయి వద్ద వినాయకుడి మండపానికి తన సొంత ఖర్చులతో శాశ్వత మండపాన్ని ఏర్పాటు చేశారు. అంతే కాకుండా శనివారం మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని చీన్య తండ గ్రామానికి చెందిన హరిచంద్ నాయక్ తనకంటు ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన జాటోత్ హరిచంద్ నాయక్ 2003 లో ఎల్ఐసి డిఎం క్లబ్ మెంబర్ గా 2006లో ఇనుగుర్తి వార్డ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2009లో కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా, తిరిగి 2014లో రెండవ సారి స్వాతంత్ర అభ్యర్థిగా పోటి చేసి ఓటమి చెందారు. అంతటితో కాకుండా 2019లో సొంత గ్రామం అయిన చీన్యతండలో టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ గా జాటోత్ అరుణహరిచంద్ ఏకగ్రీవంగా ఎన్నికయి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఇనుగుర్తి కొత్త మండలానికి రిజర్వేషన్ అనుకులిస్తే జడ్పీటిసి బరిలో దిగే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం

## జనగామ గుండ్లగడ్డ కృష్ణ భావి వద్ద మహా అన్నదాన కార్యక్రమం..

జనగామ జిల్లా సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ):
జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ కృష్ణబావి వద్ద అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి గణేష్ నవరాత్రులను గత 38 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తునారు. ఇట్టి అన్నదాన కార్యక్రమం గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అన్నప్రసాదం కార్యక్రమానికి సహకరించిన దాతలు అన్నప్రసాదం ధూపార్తి బాలయ్య పద్మ వారి కుమార్తె మెట్టు సురేష్ వందన దువాన్ష్

గణేష్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు
దుబాయ్ శ్రీనివాస్, గుజనేని త్రియంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోగికర్ శివాజీ, కోయల్ కార్ శేషు, బొల్లం కార్తీక్, నార్ల సాయి, సిరివెల్లి అనిల్, బొల్లం నరేష్, కట్కూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ప్రారంభోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్ఠ ఏర్పాట్లకు అధికారులకు తగు ఆదేశాలు జారీ : కలెక్టర్

నర్సంపేట/ప్రజాజ్యోతి
ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలల ప్రారంభోత్సవాలకు



పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని పాకాల రోడ్డు లో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ. నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను ఈనెల 17న ప్రారంభినచనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా రానున్నారని తెలిపారు. 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని, జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా పరికరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిది నూతన కళాశాలలు వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ. ప్రారంభోత్సవ ఏర్పాట్లకు నియమించిన అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఆర్డీవో కృష్ణవేణి, డీసీపీ రవీందర్, డిఎమ్అండ్ హెచ్ఓ వెంకటరమణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదనరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, డాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో జాతీయ భాషా దినోత్సవం

నర్సంపేట/ప్రజాజ్యోతి
జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు, పి అరిపిత మేడం అధ్యక్షతన జాతీయ భాషా దినోత్సవం అయిన హిందీ దివస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు హిందీ పాఠ్యాంశాల ఆధారంగా చిత్రలేఖనం చేసి సమావేశంలో ఆయా పాఠ్యాంశాలను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి అర్ పితా మేడం మాట్లాడుతూ. భారతదేశంలో అత్యధిక ప్రజలు మాట్లాడే భాష మాతృభాష హిందీ అని అన్నారు దేవనగిరి లిపి నుండి ఉద్భవించిన హిందీ సాహిత్య పరంగా సాంస్కృతికపరంగా దేశ ఉన్నత్యాన్ని చాటే విధంగా ప్రజల ఆధారాభిమానాలను పొందిందని హిందీ భాష మాట్లాడగలిగితే దేశమంతా తిరిగి రావచ్చని ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ భాష పరిజ్ఞానం అత్యంత ఆవశ్యకమని అన్నారు హిందీ భాష మర్యాదకు మారుపేరుగా ఉంటుందని ఎన్నో గజల్స్ కవితలు సాహిత్యం హిందీ పాటలు మనోరంజకంగా ఉంటాయని వివరించారు. విద్యార్థిని విద్యార్థులు హిందీ భాష పట్ల అభిమానాన్ని పొంది పట్టుదలతో చదువుకొని జాతీయ భాషలో నేటి కవులుగా ఎదగాలని అభిలాషించారు హిందీ దివాస్ ను ఇంత చక్కగా నిర్వహించిన హిందీ టీచర్ వి రవికుమార్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



ఈ చంద్రశేఖర్, ఎంఎ సాదత్, ఏ చంద్రకళ, ఎం నాగరాణి, వీ రవికుమార్, పిడి బి రవీందర్, రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చరిత్రను వక్రీకరిస్తే గుణపాఠం తప్పదు

### దోపిడి విముక్తి కావాలంటే సామాజిక వర్గ పోరాటాలే ఏకైక మార్గం

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

### రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ ఎంసిపిఐ(యు) ప్రదర్శన

నర్సంపేట/ప్రజాజ్యోతి
ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించబడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ఉటంకిస్తే తగిన గుణపాఠం తప్పదని, దోపిడి విముక్తికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటాలే ఏకైక మార్గం అని






ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ(యు) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ స్థానిక వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి అండర్ బ్రిడ్జి వరకు ఎర్రజెండాలు చేత బూని ప్రదర్శననిర్వహించారు.
అనంతరం వరంగల్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన సభ జరగగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు భూమి భక్తి విముక్తి కోసం నైజాం రజాకార్లకు, నెహ్రూ పటేల్ సైన్యాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేస్తే నేటి బిజెపి పాలకులు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు మతం రంగు పులిమి ఆ మాటన పెట్టుబడుదారులకు అనుకూలంగా విధానాలను రూపొందించి రజాకార్ల మాదిరిగానే విధానాలు అవలంబిస్తున్నారని రజాకార్లకు వారసులు బిజెపి కాంగ్రెస్ పార్టీలే అని నిజమైన రైతాంగ సాయుధ పోరాట వారసులు స్ఫూర్తి ప్రదాతలు కమ్యూనిస్టులేనని, నాడు నేడు భూమి కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతూనే ఉన్నారని ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారం చేపట్టాక హామీలను విస్మరించి ప్రజలపై భారాలు మోపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని గుర్తు తెచ్చుకొని ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పార్టీ జిల్లా నాయకులు ఐతం నగేష్ ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ నగర నాయకులు పరిమళ గోవర్ధన్ రాజు అప్పనపురి నరసయ్య నలివెల రవి జటబోయిన నరసయ్య కొడారి నరహరి చందరాజు నిర్మల బిందు లావణ్య ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలు బాగుండాలి.

### వాడవాడల్లో మహా అన్నదానం.

### విఘ్నేశ్వరుడికి కుంకుమ పూజ. ప్రత్యేక అర్చనలు.

### మాజీ జెడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్)

రఘునాథపల్లి, సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి)
వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి రకరకాల నైవేద్యలతో స్వామివారికి భక్తులు సమర్పిస్తున్నారు శనివారం రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని వివిధ వాడల్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మసీదు రోడ్ మల్కాపురం మానస అన్వేష్ గౌడ్ నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే గౌడ వీధిలో పద్మ మెడికల్ షాప్ యజమాని కరింకోండ ప్రదీప్ కుమార్ నేపథ్యంలో గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ పాల్గొని మాట్లాడుతూ. గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ బాగుండాలని ఆయన అన్నారు గణేశుడు నవరాత్రి ఉత్సవాలు యువకులు ఉత్సవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహమ్మద్ బాష్మియా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా రవి దంపతులు. స్థానిక యూత్ నాయకులు రంగు రాజు గౌడ్, కోళ్ల రాజు గౌడ్, హరీష్ గౌడ్, కోళ్ల కిరణ్ కీర్తన గౌడ్, కోళ్ల సాయికుమార్ గౌడ్, రంగు శోభన్ గౌడ్, పద్మశాలి సంఘం నాయకులు కరిమికొండభాస్కర్ పద్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## బడిలో బర్లు...

### డంపింగ్ యార్డును తలిపిస్తున్న పాఠశాల
### - ఆశ్చర్యాన్ని కలిపిస్తున్న మందు సీసాలు, వ్యర్థ పదార్థాలు

ఇనుగుర్తి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి): మండలంలోని కొమటిపల్లి గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గత కొద్ది రోజులుగా బర్లను బడిలో కట్టెస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెలితే ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో బర్లను కట్టెస్తూ విద్యార్థులకు ఇబ్బందులను



కలిగిస్తున్నారు. పచ్చదనం పరిశుభ్రతలో అందరి కంటే ముందు ఉండే ఉపాధ్యాయులు కొంతమంది బర్లను పాఠశాలలో ఆవరణంలో కట్టేస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**డంపింగ్ యార్డును తలిపిస్తున్న పాఠశాల**
ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డును ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసిందే. కాని కొమటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏకంగా డంపింగ్ యార్డును తలిపిస్తుంది. పాఠశాలలో చెత్త చెదారం కాకుండా గ్రామంలో చెత్త, వ్యం

## ఏచూరి సీతారాంకి విప్లవ జోహార్లు

ఇనుగుర్తి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):
సీనియర్ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ(ఎం)ఐదవ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారాం అనారోగ్యంతో తుది శ్వాస విడవడంతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇనుగుర్తి మండలానికి చెందిన సిపిఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామ కార్యదర్శి ఆవుల



వెంకన్న ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావటి నరసయ్య మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన ఇండియా కూటమిలో ప్రధాన పాత్ర పోషించి పలు పార్టీలను ఏకతాటిపై తీసుకొచ్చాడని అలాంటి కామ్రేడ్ ఏచూరి సీతారాం మరణం కార్యకర్తలకు, సిపిఐ(ఎం) పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి సంజీవరెడ్డి, కాంచన బోయిన వెంకన్న, తోట యాకమ్మ, ఎస్కే అమీర్, ఆవుల ఉప్పలయ్య, గంజి కృష్ణారెడ్డి, సుంకరి జెన్నయ్య, బూర రాజు మరియు ఇతరులు పాల్గొన్నార్థ పదార్థాలు, మందుసీసాలు పాఠశాలలో పడేస్తూ చిన్నపాటి డంపింగ్ యార్డను తయారు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది

## స్నేహ యూత్ అసోసియేషన్ అద్వర్యం లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం


నర్సంపేట/ప్రజాజ్యోతి
నర్సంపేట పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా (స్నేహ నగర్ ) స్నేహ యూత్ అసోసియేషన్ అద్వర్యం లో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన, అన్నప్రసాద దాత 9 వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్



రెడ్డి, మునిసిపల్ చైర్మన్ గుంటి రజని కిషన్, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు నాయిని సునీత.
ఈ కార్యక్రమానికి సహాయ సహకార దాతలుగా మెర్గు దీక్ష మోహన్, వైనాల స్నేహలత శ్యామ్ రాజ్, గాండ్ల స్రవంతి శ్రీకాంత్, గాడిదాసి అమల పైడి, దిద్ది సరిత రాజకుమార్, మాటేటి మాధవి కార్తీక్ సహకరించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమం లో యూత్ బాధ్యులు లినాయిని వేణుచంద్, మెడిద శ్రీనివాస్, కొల్లాపురం రాజేష్, గాలి శ్రీనివాస్, నాయిని సతీష్, గడ్డం వినయ్, ఆబోతు రాజకుమార్, వేల్పుల కుమార్, మట్లపెల్లి శ్రీనివాస్, రాదారపు శివాజీ, నాయిని చందు, మేక మహేష్ మరియు స్వర్ణ భారతి యూత్ బాద్యులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మహాత్మ జ్యోతిరావు బాపూలే నర్సంపేట విద్యార్థులు

నర్సంపేట/ప్రజాజ్యోతి
వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన అండర్ 12,14 సంవత్సరాల బాలికల విభాగంలో నర్సంపేటలోని మహాత్మ జ్యోతిరావు బాపులే స్కూల్ విద్యార్థులు పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్షిత, సహస్ర, నయానిక, అక్షర గోల్డ్ మెడల్ సాధించారు..షాట్ పుట్ విభాగంలో రక్షిత, లేఖ సిల్వర్ మెడల్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు ఈనెల 18,19వ తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ మంగా తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ మంగా, పిఈటి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి

### బొల్లు యాదగిరి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు

మోత్కూర్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మోత్కూర్ మండలం ముషీపట్ల గ్రామ శాఖ మహాసభ నేర్లకంటి సత్తయ్య అధ్యక్షన



జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై, బొల్లు యాదగిరి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మాట్లాడుతూ రైతు భరోసా ఎకరానికి, 15000/ రూ లు, ఆసరా పెంక్షన్ వృద్దులకు 4000/ మహిళలకు నెలకు 2500/,రూ లు, ఇండ్లు, రేషన్ కార్డులు, లాంటి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో, పూర్తిగా విఫలమైనదని విమర్శించ్చారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేసి, ప్రజల విశ్వాసాన్ని పొందాలని అన్నారు. అనంతరం ముషీపట్ల ఊరచెర్వు కట్ట వేడెల్పు చేసి, మరమ్మత్తు చెయ్యాలని, ఎస్సి కాలనిలో సీసీ రోడ్లు, కమిటీ హాలు నిర్మించాలని, నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణంతో పాటు, ముషీపట్ల నుండి బుజిలాపురం వరకు, ముషీపట్ల కాల్మకుంట నుండి అనాజిపురం వరకు, పనకబండ నుండి, ముషీపట్ల వరకు బిటి రోడ్లు వేసి, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామ మహాసభలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి , సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పైళ్ల రాంరెడ్డి, పాటి శ్రీనివాస రెడ్డి, నార్లకంటి సత్తయ్య, భువనగిరి యాదయ్య, మామిడి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

హాలియా, సెప్టెంబర్14(ప్రజా జ్యోతి) :

సకల దేవతలకు ఆరాధ్యుడైన శ్రీ మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం హాలియా పట్టణంలో స్వామి



వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సంతోషాలు, పాడిపంటలతో వర్థిల్లాలని భగవంతుడుని కోరుకున్నట్లు వెల్లడించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డించారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్)మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, ఇస్రం లింగస్వామి, కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, కామసాని వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరేష్, తిరుమల వెంకట్ రెడ్డి, బొమ్మపాల కోటేష్, మల్లికార్జున్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, చక్రవర్తి, అఖిల్, శివశంకర్, గౌతమ్, నాగరాజు, నితిన్, యోగేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న టిప్పర్ ను ఢీ కొట్టిన అంబులెన్స్... ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14, ( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలం గూడూరు శివారులో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం లో ఆగి ఉన్న టిప్పర్ ను అంబులెన్స్ బలంగా ఢీకొట్టడంతో నెల్లూరు కు చెందిన డ్రైవర్ మధ్యాహ్నం రాకేష్ (25) అక్కడికక్కడే మృతిచెందగా, పేషెంట్ సహా ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన సునీత వారం రోజుల క్రితం నెల్లూరులోని బంధువుల ఇంటికి వెళ్ళింది. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో దయాలసిస్ కోసం బంధువులు చొక్కా శివకుమార్, సుబ్బమ్మ, కొండేటి సునీల్ లతో కలిసి అంబులెన్స్ లో హైదరాబాదుకు తరలిస్తున్నారు. కాగా గూడూరు సమీపంలో తెల్లవారుజామున రోడ్డుపై నిలిపి ఉంచిన టిప్పర్ ను బలంగా ఢీకొట్టడంతో అంబులెన్స్ నుజ్జునుజ్జు అయ్యి డ్రైవర్ తీవ్ర గాయాలతో అందులో ఇరుక్కుపోయాడు. పేషంట్ సునీతకు బలమైన



గాయాలు కావడంతో హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. గాయపడ్డ సునీల్, శివకుమార్, సుబ్బమ్మ లను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం గమనించిన స్థానికులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో శ్రమించి డ్రైవర్ ను బయటకు తీయగా, అప్పటికే అతడు మృత్యువాత పడ్డట్టు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.వీరబాబు తెలిపారు.

## "మోడల్" అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన మిర్యాలగూడ జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల - ఎంఈఓ బాలాజీ నాయక్

### పాఠశాలకు 38 వేల రూపాయల విలువైన పుస్తకాలు అందించిన స్వచ్ఛంద సంస్థ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైనట్లు మండల



విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ తెలిపారు. మిర్యాలగూడ సమగ్ర అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని బాలాజీ నాయక్ అన్నారు. విజ్ఞాన ప్రచురణలు నెల్లూరు అనే స్వచ్ఛంద సంస్థ 38 వేల రూపాయలు విలువగల 365 లైబ్రరీ పుస్తకాలు పాఠశాలకు అందించిన సందర్భంగా శనివారం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. భారతీయ శాస్త్రవేత్తలు, రచయితలు, జాతీయ నాయకుల జీవిత విశేషాలతో పాటు, శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానమును పెంపొందించే అనేక పుస్తకాలు లైబ్రరీ నందు అందుబాటులో ఉంచి ప్రతి విద్యార్థి రోజు ఒక పిరియడ్ పుస్తక పఠనం చేసే విధముగా ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయులు పుస్తక పఠనంపై విద్యార్థులకు ఆసక్తి రేకెత్తించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరుచుటకు ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికలు తయారుచేసి బోధనోపకరణాలు, డిజిటల్ తరగతుల ద్వారా సులభతరంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు అవగాహన కలిగే విధంగా అభ్యసన ప్రక్రియలు అమలు పరచాలని కోరారు. విద్యార్థుల డైరీలలో రోజువారి ఇంటి పని ఇస్తూ నోట్ బుక్కులు ప్రతిరోజు పరిశీలించి మెరుగైన విద్య కోసం సూచనలు చేయాలని కోరారు. సైన్స్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీలను విరివిగా వినియోగించాలని పేర్కొన్నారు. బాలికలకు టై బెల్ట్ గుర్తింపు కార్డులుఅందించామని, అలాగే ఉపాధ్యాయులు కూడా గుర్తింపు కార్డులతో తరగతి గదులలో హాజరుకావాలని పేర్కొన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టాలెంట్ టెస్టులో 10వ తరగతి విద్యార్థిని ఎస్. లేపాక్షి ప్రథమ స్థానం పొందారని, రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలకు పాఠశాల నుండి ఎంపికైన ఏకాంబేశ్వరి, ఎస్.కె అలీరా, శృతి, దోహిత, జ్యోత్స్న, భాగ్యశ్రీ లను అభినందించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ పాఠశాలలో అన్ని వసతులు సమకూర్చి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థినిలందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు పరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక హిందీ భాష

### పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య

తుంగతుర్తి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

భిన్నత్వంలో ఏకత్వానికి హిందీ భాషా ప్రతీక అని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యా భారతి పాఠశాలలో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర పోరాటంలో వివిధ ప్రాంతాల ప్రజలను ఐక్యమత్యం చేయడానికి హిందీ ఎంతో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని భారత ప్రభుత్వం హిందీని దేశభాషగా గుర్తించిందని అన్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలో అత్యధికంగా ప్రజలు మాట్లాడే భాష హిందీ అని అన్నారు. ప్రపంచంలోనే అనేక యూనివర్సిటీలలో హిందీ కి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఆ యూనివర్సిటీలలో హిందీ కోర్సులు సైతం ప్రవేశపెట్టడం శుభపరిణామన్నారు. హిందీ నేర్చుకుంటే ఇండియా మొత్తం తిరిగి రావచ్చని అదే ఇంగ్లీష్ నేర్చుకుంటే ప్రపంచం మొత్తం చుట్టి రావచ్చని అన్నారు. అవునా విద్యార్థులు హిందీ పై ప్రత్యేక దృష్టి సారించి హిందీ నేర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ మేరకు పాఠశాలలో హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య, డైరెక్టర్ ఎండి నజీర్, సీనియర్ ఉపాధ్యాయులు అంబటి రమేష్., లింగమూర్తి, ఈరోజీ, సురేష్, సరిత, స్వప్న, అనిత, మున్ని, సునీత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

### హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 17 వ వార్డు గంజ్ మార్కెట్ యార్డ్ లో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు చెన్న స్వాతి మహేష్ , వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ , మండల పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , ఎలిమినేటి కృష్ణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , కౌన్సిలర్లు ఈరపాక నరసింహ , కైరంకోండ వెంకటేశం , సలావుద్దీన్ , వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ , పచ్చల హేమలత జగన్మోహన్ , పడిగెల రేణుక ప్రదీప్ , నాయకులు పోలిశెట్టి అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలకు పైగా వినాయక నవరాత్రి ఉ



త్సవాలలో భాగంగా భక్తుల కోసం మార్కెట్ యార్డ్ గంజ్ ఏరియాలో గణములకు అధిపతి అయిన మహాగణపతిని ప్రతిష్టించి , హెూమాలు , యజ్ఞలు , అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇలా అనేక రకాల భగవంతుని కార్యాలు ఆనాటి సంఘం పెద్ద మనుషుల ఆశీర్వాదంతో నేటి తరం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలలో ఆధ్యాత్మిక భక్తి భావనలను పెంపొందిస్తున్నట్లు స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించిన స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. గణపతి ప్రతిష్ట రోజు నుండి మొదలుకొని నిమజ్జన శోభాయాత్ర వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరపడం , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలను చేపట్టాలని సంఘం సభ్యులను కోరారు. వివేకానంద యువజన సంఘం పసుపునూరి మనోహర్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం , యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం , జూలూరి కిరణ్ , ఎడవెల్లి నవీన్ కుమార్ , మంచు కంటి రవికుమార్ , కూరెళ్ళ విశ్వం , మంచ్యాల రమేష్ , బాదం వెంకటేశ్వర్లు , ఇమ్మడి నరేష్ , లెంకలపల్లి శ్రీధర్ , పత్తి హరి శంకర్ , రాజశేఖర్ , ఉదయ్ కుమార్ , వెంకటయ్య గంజ్ ఏరియ వ్యాపారస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వివేకానంద యువజన సంఘం సభ్యులు.

## పీఎం కేంద్రీయ విద్యాలయ విద్యార్థుల ఎన్నికలు

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

పీఎం కేంద్రీయ విద్యాలయ భువనగిరి లో విద్యార్థుల కోసం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్ బాయ్ మరియు డెప్యూటీ హెడ్ గర్ల్ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల



ప్రక్రియలో, హెడ్ బాయ్ గా ప్రఫుల్ రెడ్డి మరియు ప్రేమ్ రాజ్, హెడ్ గర్ల్ గా సహస్ర మరియు హర్షిత, డెప్యూటీ హెడ్ బాయ్ గా శివ సాయి రమణ మరియు శ్రీకర్, డెప్యూటీ హెడ్ గర్ల్ గా శ్రీనిధి మరియు నేహా విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ చంద్రమౌళి ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియ పై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యం అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ ఎన్నికల నిర్వహణలో కార్యకర్తలుగా వ్యవహరించి, ప్రక్రియను సాఫల్యంగా పూర్తి చేశారు. ప్రిన్సిపాల్ అభిప్రాయపడుతున్నట్లుగా, ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో రాజకీయ అవగాహనను పెంపొందించడమే కాకుండా, వారి సమాజ సేవా స్పృహను కూడా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు.



## సాహృదయంతో స్పందిస్తూ మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేతహో

రామన్నపేట సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు జెల్లా ప్రకాష్ అనారోగ్య కారణాలతో మృతిచెందగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్, సహృదయంతో స్పందిస్తూ పదివేల




రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకి అందజేసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి దహనకార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి వెంట పాల్గొన్నవారు రాపోలు బలరాం ,రాపోలు గణేష్, రాపోలు అంబరుషి ,వనం సిద్దేశ్వర్ ,రాపోలు శ్రీకాంత్, రాపోలు భవన ఋషి, రాపోలు పాండు, బడుగు అమర్నాథ్ ,రాపోలు రాజు, జెల్లా గోపాల్, జెల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

## సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

కొండమల్లేపల్లి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి:

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం రోజు కొండమల్లేపల్లి




మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ఆయన ఆశయ సాధన కొరకు కార్యకర్తలు అందరూ అలుపెరగని పోరాటాలు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నా రు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దామోదర్ రెడ్డి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వారి పుట్టిన రోజు ను జిల్లా వ్యాప్తంగా పండుగల అభిమానులు జరుపుకోవడమే అందుకు నిదర్శనమని వారు కొనియాడారు. అనంతరం



మిఠాయిలు కార్యకర్తలకు స్వీట్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పెండెం రామ్మూర్తి, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, పెద్ద బోయిన అజయ్ కుమార్, ముత్యాల వెంకన్న, వీరబోయిన రాములు, కొమ్ము జోహార్, అక్కినపల్లి రాములు, బొంకూరి రమేష్ ,బొంకూరి రంజిత్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలను కాపాడండి...సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి

అనంతగిరి సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి)

భారీ వర్షపాతం నమోదు అయ్యి, ఉప్పొంగిన వరద తీవ్రత కారణంగా నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం సమీపంలో ఎడమ కాలువకు 132,233 కిలోమీటర్ల వద్ద రెండు చోట్ల గండిపడటంతో నీటి ప్రవాహానికి పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని సిపిఐ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... సుమారు 60 అడుగుల మేర గండిపడడంతో ప్రధాన కాలువకు నీటి నిలిపివేశారు. దీంతో పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని అన్నారు. ఎడమ కాలువకు గండిపడి 14 రోజులు గడుస్తున్న అధికారులు ఇప్పటికి పనులు పూర్తి చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వరదల తీవ్రతకు పంటలు నష్టపోయిన రైతులు, కొద్దిగా గొప్ప మిగిలిన పంటలను కాపాడుకుందాం అంటే ప్రస్తుతం కాల్వకు గండిపడి నీటిని నిలిపి వేయడంతో ఆ ఆశ కూడా లేకుండా పోయిందన్నారు. ఇంకా కొన్ని రోజులు గడిస్తే పూర్తిగా పొలాలు ఎండిపోయి చేతికి రాకుండా పోతాయని దీంతో రైతు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు తెచ్చిన అప్పులు కట్టలేక మానసిక వేదనకు గురవుతారన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, స్పందించి తక్షణమే గండి పూడ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## ముమ్మరంగా గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

బిక్కనూర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)
భిక్కనూర్ మండల కేంద్రంలో శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ సమీపంలో గల



శాఖరికుంటలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలు సులువుగా వెళ్లేందుకు రహదారిని చదును చేసి, విద్యుత్ దీపాలను అమర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ, సాయికుమార్

భిక్కనూర్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)
బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గణేష్ నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భిక్కనూరు ఎస్ఐ, సాయికుమార్ చెప్పారు. గ్రామంలో ప్రతిష్టించిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం



యూత్ క్లబ్ సభ్యులతో మాట్లాడుతూ .. గణేష్ ఊరేగింపులో ఎలాంటి గొడవలు లేకుండా చూసుకోవాలి ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ఎవరైనా డీజే పెట్టకూడదని ఎవరైనా నిబంధనకు అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, ఎక్స్ ఎంపిటిసి సభ్యుడు కోడూరు సాయ గౌడ్, యూత్ సంఘ సభ్యులు సత్తూరి రాకేష్, బండి బిక్షపతి గౌడ్, గజ్జల గిరి,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడినికలిసిన కంచర్ల కాంగ్రెస్ నాయకులు

బిక్కనూర్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)



పీ సీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నర్సాగౌడ్, యూత్ విభాగం కార్యదర్శి తిరుపతి గౌడ్, ఆయన కలిసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఉన్నారు.

## దుర్గామాత గద్దెనిర్మానానికి సహకారం

తాడ్వాయి సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి)
దుర్గామాత గద్దె నిర్మాణానికి మాట ఇచ్చిన ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి.



సోమవారం గ్రామంలో దుర్గామాత కోసం గద్దె కట్టివ్వలని సోమరం గ్రామ పెద్దలు శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి కోరడం జరిగింది. పైడి ఎల్లారెడ్డి గ్రామ పెద్దల మాట మేరకు గద్దె నిర్మించి ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై సోమవారం గ్రామ పెద్దలు పైడి ఎల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమవారం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బోధన్ ఎమ్మెల్యే

బోధన్ రూరల్, ప్రజాజ్యోతి,సెప్టెంబర్ 14 :- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిని శనివారం వ్యవసాయ కమీషనర్ కార్యలయం నాంపల్లి హైదారాబాద్ నందు మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఆయన వెంట బోధన్ నియోజకవర్గం సినియర్ కాంగ్రెస్ నాయకులు బిల్లా రామ్మోహన్ రావ్ తదితరులు ఉన్నారు.



# రైతుల అభివృద్ధికి కృషి చేస్తా

### ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి చిట్యాలలో ఘనంగా సన్మానం

తాడ్వాయి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)
చిట్యాల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏఎంసి వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి



ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు ఫలితం ఉంటుంధని తెలిపారు. ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, రైతుల శ్రేయస్సు పై పనిచేస్తానని తెలిపారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం చిట్యాల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ఉండాలని రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జోరు పెంచాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వర్కింగ్



ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, షౌకత్, మెట్టు రామచంద్రం, సంజీవులు, లక్ష్మణ్ చారి, రాజేశ్వర్ రెడ్డి,రాఘవేందర్ గౌడ్, రాజీవ్ ,చిట్యాల గ్రామ కాంగ్రెస్ కమిటీ, కంది విట్టల్, గనీశం కిషన్ రావు, మ్యడం బాలయ్య, కోటగిరి సిద్ధ రాములు, ఎండిగె బలం భాయ్ భీమ్రావు , పాత రాజం, సొంటికే భీమయ్య, శంభాల ప్రవీణ్ కుమార్, కంది శేఖర్, లాండె రాజారాం,శంభల రమేష్, సాకలి రాజయ్య, పులి రాజయ్య, పులి రాజేందర్, మల్లయ్య, ఆశయ్య , సంగయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ను ఆదరించిన ప్రభుత్వమే బిఆర్ఎస్

రామారెడ్డి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోబారాస నాయకులను అభినందించిన రైతు వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి బారాస నాయకులు వెళ్లి వస్తుండగా సాంగోజివాడి గ్రామ సమీపంలో ఇటుకల సత్యం అనె ఒక రైతు కేసీఆర్ పార్టీ సభ్యులు మీరు అని గ్రహించి కాసేపు రైసుతో ముచ్చటించారు. ఆనందంతో ఆ యొక్క రైతు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే మా బతుకులు బాగుపడ్డాయని రైతు బాగోగులు చూసిన వ్యక్తి కెసిఆర్ అని, కేసిఆర్ సామాన్య వ్యక్తి కాదని, అతను తెలంగాణ ఉద్యమానికి ఆద్యం పోసిన నాయకుడని కొనియాడారు. ఆ రైతు అక్కడున్న బారాస నాయకులకు చేతులెత్తి దండం పెట్టాడు. దాంతో ఆగకుండా తన పంట పొలంలోగల మొక్కజొన్న కంకులు కాల్చి ఇస్తానని వాటిని తిని వెళ్లాలని మొండి పట్టు పట్టాడు. దీంతో అక్కడున్న నాయకులు ఎంతో ఉత్సాహంతో ఆనందం వ్యక్తం చేశారు. మొక్కజొన్న కంకులు కాల్చిన వాటిని తిన్నారు. అంతే కాకుండా మీరు ఉమ్మడి సదాశివ నగర్ రామారెడ్డి మండలాలకు చెందిన బారాసా నాయకులని రైతు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తాను పత్రికల్లో చూస్తున్నాను అన్నారు.రైతుల మేలు కోరే ప్రభుత్వమే బారాస అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ ను సీఎం చేస్తామని ఆ రైతు ఎంతో భావోద్వేగానికి గురయ్యాడు. ఏది ఏమైనా గ్రామీణ ప్రాంత రైతాంగంలో కేసీఆర్ పట్ల ఉన్న ఆత్మవిశ్వాసం వెలకట్టలేనిది దీన్ని బట్టి తెలుస్తుంది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో బారాస



నాయకులు ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, గాంధారి బారాస మండల అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, కాలభైరవ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్, జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్, చింత గారి శ్రీను, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 16 వ తారీకు తాసిల్దార్ కార్యాలయం ముందు కమ్మర్పల్లి మండల రైతు జేఏసీ నిరసన కార్యక్రమం

### కమ్మర్పల్లి మండల రైతు జేఏసీ సమావేశం

ఆర్మూర్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)
కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఆర్మూర్ రైతు జేఏసీ



పిలుపుమేరకు కమ్మర్పల్లి మండల రైతు జేఏసీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ16 వ తేదీ సోమవారము నాడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టాలని మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఉదయం 11 గంటల వరకు పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని రెండు లక్షల రుణమాఫీ, రూ,7500/- రైతు భరోసా, వరి పంటకు రూ, 500/- బోనస్ హామీల అమలుకై ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పార్టీలకు అతీతంగా రైతులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమ్మర్పల్లి మండల రైతు జేఏసీనాయకులు ఈ సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో గడ్డం నర్సారెడ్డి, సార సురేష్,రేగుంట దేవేందర్,బద్దం రాజేశ్వర్, రేంజర్ల మహేందర్,కొత్తపల్లి రఘు, నల్ల మోహన్ రెడ్డి, ఉట్నూరు బాలయ్య, మలకన్నగారి రాజన్న, కొమ్ముల రాజన్న, బషీర్ అశోక్, సంత పెద్ద రాజేశ్వర్, బద్దం రాజశేఖర్ మండల రైతు జేఏసీనాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివి

**.. 6వ వర్ధంతి సందర్భంగా అన్నదానం, పండ్ల పంపిణీ**
**... తండ్రి మార్గంలో జర్నలిస్టు వృత్తి లో కొనసాగుతున్న తనయుడు కిషోర్ గౌడ్ ....**

నిజామాబాద్జి
సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివని మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారుతినగర్ లో స్నేహ సొసైటీలో అంజాగౌడ్





6వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్నేహ సొసైటీలోని వికలాంగ,మానసిక విద్యార్థులకు బిస్కెట్లు.పండ్లు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని వలస కూలీలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ మాట్లాడుతూ అంజాగౌడ్ జర్నలిజంలో గ్రామీణ స్థాయి రిపోర్ట్ నుంచి జిల్లా స్థాయి రిపోర్టర్ గా ఎదిగారన్నారు. ఎన్నో అవినీతి,అక్రమాలను వెలికి తీసి తన వంతు సమాజానికి సేవ చేశారన్నారు. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం,అధికారుల దష్టికి తీసుకువెళ్లడానికి నిత్యం కృషి చేశారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కిషోర్ గౌడ్ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మజ్నుర్, యువజన నాయకులు బిలేందర్ సింగ్ విజయ్ కుమార్ ,నరేందర్ గౌడ్, సాయి శ్యామ్ . తదితరులు పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :
నగరంలోని నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాలలో హెడ్ గర్ల్, హెడ్ బాయ్ లుగా ఎన్నుకున్నారు. ఈ



కార్యక్రమానికి నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెడ్ బాయ్ గా సాయి స్మరణ్, హెడ్ గర్ల్ పౌర్ణమి రాథోడ్ , డిప్యూటీ హెడ్ బాయ్ రితేష్ (8వ తరగతి), డిప్యూటీ హెడ్ గర్ల్ హిమాని (8వ తరగతి), హెడ్ బాయ్ అద్వైత్ (5వ తరగతి), హెడ్ గర్ల్ డి.వైష్ణవి (5వ తరగతి)లకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివాజి పటేల్, జోనల్ కోఆర్డినేటర్లు మహేష్, కల్పన, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ఎడి అరుణ్, వీసీలు అక్షిత, అనిలా తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ లో చోరి

ప్రజా జ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ నగరంలోని 3వ టౌన్ పరిధిలో గల హమాల్ వాడిలోని మెడికల్ షాప్ లో చోరి జరిగింది. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగు చూసింది. హమాల్ వాడిలోని గజానన్ మెడికల్ షాప్ యజమాని సంతోష్ కుమార్ శుక్రవారం రాత్రి తాళం వేసి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. మెడికల్ షాప్ లోని కౌంటర్ లో గల రూ.1,18,000 నగదును ఎత్తుకెళ్లారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో ఓ వ్యక్తి చోరికి పాల్పడినట్లు కనబడుతుంది. ఈ మేరకు మూడవ టౌన్ ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలాన్ని క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించారు.

## తాళం వేసి ఉన్న వెటర్నరీ హాస్పిటల్

### సమయపాలన పాటించని వెటర్నరీ సిబ్బంది. ఇబ్బందులు పడుతున్న పాడి రైతులు.

తాడ్వాయి సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి)
తాడ్వాయి లో ఉదయం 11 గంటలకు కూడా తాళం వేసి ఉన్న వెటర్నరీ హాస్పిటల్.మండలం కేంద్రంలోని వెటర్నరీ హాస్పిటల్ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని వివిధ గ్రామాల పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం





చేస్తున్నారు.తాజాగా శనివారం వెటర్నరీ సిబ్బంది ఉదయం 11 గంటలు వరకు సైతం హాస్పిటల్ తెరవకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం సమయానికి రావడం లేదని మధ్యాహ్నం తరువాత ఎవరు కూడా ఆసుపత్రి లో అందుబాటులో ఉండటం లేదని రైతులు తెలిపారు.వివిధ రకాల జబ్బులతో పాడి రైతులు తమ పాడి పశువులను వెటర్నరీ హాస్పిటల్ వద్దకు తీసుకొచ్చామని , వెటర్నరీ డాక్టరు ,సిబ్బంది సమయానికి అందుబాటులో లేకపోవడం తో తమ పశువులకు వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నమ్మన్నామని రైతులు తెలిపారు .ఇకనైనా సంబందిత ఉన్నత అధికారులు స్పందించి వెటర్నరీ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలని, సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ...

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి పట్టణంలోని పంచముఖ హనుమాన్ కాలనీ నందు రూ. 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైయిన్ల నిర్మాణ పనులకు కామారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులు డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్,





పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్ లో ఒకే సారి కాల్వల నిర్మాణం కోసం రూ. 25 లక్షలతో శంకుస్థాపన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. షబ్బీర్ అలీ భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ఇక్కడి ప్రజలు వారి ఇబ్బందులను షబ్బీర్ అలీ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి నిధులను విడుదల చేయించారన్నారు. షబ్బీర్ అలీ నాయకత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో కామారెడ్డి పట్టణ రూపు రేకలు మారిపోతుందని, అభివృద్దిలో ముందుకు దూసుకుపోతోందని అన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

రాజంపేట సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :
విద్యుత్ షాక్ తో ఓ రైతు మృతి చెందిన ఘటన రాజంపేట మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో జరిగింది.వివరాల్లోకి వెళితే ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముక్కిరి ఎల్లయ్య (వయసు 41) శనివారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో తన వ్యవసాయ భూమిలో బోరు



స్టార్టర్ చుట్టూ ఉన్నటువంటి గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడున్న కరెంటు వైర్ తగిలి అక్కడికక్కడే మరణించారు.మృతుని భార్య,ఇద్దరూ పిల్లలు కలరు. మృత్యుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.మృత్యుని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు.

## బాల్కొండ లో బాలుడి దారుణ హత్య

**నాలుగు రోజుల క్రితం చిట్టాపూర్ లో అదృశ్యమైన బాలుడు**
**బాల్కొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**
**పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు**
**కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ఆర్మూర్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)



బాల్కొండ మండల కేంద్రంలో దారుణ హత్య జరిగింది. నాలుగు రోజుల క్రితం చిట్టాపూర్లో మిస్సయిన బాలుడి హత్య కలకలం రేపుతుంది, గత నాలుగు రోజుల క్రితం మిస్సింగ్ అయిన బాలుడు కథ విషాదంతమైంది, బాల్కొండ లోని పురాతన ఖిల్లా వద్ద కచ్చు రాకేష్(12) దారుణ హత్యకు గురయ్యాడు,బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన కచ్చు భాను లస్యయ్య ల కుమారుడైన రాకేష్ నాలుగు రోజుల క్రితం మిస్సింగ్ అయ్యాడు, బాలుడి ఆచూకీ లభించకపోవడంతో బాల్కొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, శనివారం ఉదయం బాలుడి మృతదేహం ఉందని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఘటన స్థలాన్ని సిఐ శ్రీధర్ రెడ్డి ఎస్సై నరేష్ లు పరిశీలించారు, డాగ్స్ స్కాడ్ ను రప్పించి పరిశోధన ప్రారంభించారు.

## శేఖపుర్ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ చొరవతో

జహిరాబాద్, సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ మండల పరిధిలోని శేఖపుర్ గ్రామంలో గత కోంత కాలంగా వర్షంతో గుంతలమైన రోడ్లతో




వాహనాలు రాకపోకలకు,నడవడానికి కుడా రాకుండా ఇబ్బంది గా ఉంది అని గ్రామస్తులు కాంగ్రెస్ నేత మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ద్రుష్టి కి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించిన డా.ఎ చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నిన్న సాయంత్రం శేఖపుర్ గ్రామంలో రోడ్లను పరిశీలించారు . రోడ్డును బాగుచెయలని జె.జె కాంట్రాక్టు అదినేత జావీద్ ని కోరడంతో వారు వెంటనే గంటలు వ్యవధి లోనే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు సమస్య తీరనుండడాంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తు మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## అల్లాదుర్గం గణేష్ మండపాల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమాలు.

అల్లాదుర్గం హనుమాన్ మందిరం వద్ద ప్రతిష్టించిన వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

అల్లాదుర్గం సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రమైన అల్లాదుర్గంలో కన్నుల పండువగా జరుగుతున్నాయి. అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్, అల్లాదుర్గం, ముస్లాపూర్, చిల్వర్ ,కాయిధంపల్లి, చేవెళ్ల, ముప్పారం, బహిరన్ దిబ్బ తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయకులకు నిత్యం పూజ కార్యక్రమాలు



నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కలను చెల్లించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ గణేష్ నవరాత్రి మహోత్సవాలను వైభవంగా జరుపుతున్నారు. రాత్రి వేళల్లో స్థానిక ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు పూజారులు ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని హనుమాన్ మందిరం వద్ద ప్రతిష్టించిన వినాయకుడు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శనివారం నాడు ఈ వినాయకుని వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ యువజన సంఘం వారు వినాయకుని వద్ద అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షులు కే భూమయ్య, యూత్ సభ్యులు ఏ. నరసింహులు, తులసీదాస్, బి. ఈశ్వర్ ,మోహన్, కనకంటి నాగరాజు, వై సంతోష్, బి. మహేష్, జంగం శ్రీకాంత్, . బి.బేతయ్య,బి రాందాస్, యం గోవర్ధన్ గౌడ్, ఎం గణేష్ గౌడ్,ఎం దుర్గేష్, ఏ ఆనంద్, కే .నవదీప్, వై బన్నీ, ఎం శివ, ఎం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టి జి ఐ ఐ సి పారిశ్రామికవాడలో ఇష్ట రాజ్యాంగ వ్యాపారవేతలు...

**- ఏండ్లు గడుస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు**

**- కోర్టు వ్యవహారంలో ఉన్న భూముల్లో యదేచ్ఛగా వ్యాపార నిర్మాణాలు**

**- టి జి ఐ ఐ సి పర్యవేక్షణ లోపంతోనే మామూలు అందుతున్నట్లు ప్రజల ఆరోపణలు**

మనోహరాబాద్, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ ముప్పిరెడ్డిపల్లి ప్రధాన కూదలి వద్ద ఇష్టారాజ్యంగా వ్యాపార సముదాయాలు. కళ్ళకల్ గ్రామ శివారులో టి జి ఐ ఐ సి భూములను గత వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పరిశ్రమల కోసం ఏర్పాటు చేశారు. దీంతో టి జి ఐ ఐ సి వారు పరిశ్రమలకు అప్పగించగా ఆ భూములు కోర్టు




వివాదంలో ఉన్నాయి. ఇదే అదునుగా చేసుకున్న కొందరు బడావేతలు వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీరికి వత్తాసు పలుకుతున్న టి జి ఐ సి పారిశ్రామిక సంస్థ నెల రూపంలో మామూలు వసూలు చేస్తున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా టి జి ఐ ఐ సి ప్రైవేటు వ్యక్తులను సెక్యూరిటీగా ఏర్పాటు చేసినప్పటికీ వారితో మామూళ్లు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం ప్రచురిస్తుండటంతో టి జి ఐ ఐ సి కమిషనర్ను వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా సమాధానం చెప్పలేక తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆవేదన తెలుపుతున్నారు.

టి జి ఐ ఐ సి ఐల మేనేజర్ దుర్గా ప్రసాద్ ను వివరణ కోరగా పై అధికారులతో తెలుసుకోవాలని ఫోన్లో ప్రజా జ్యోతి విలేకర్ తో మాట్లాడారు. వ్యాపార సముదాయాల నెల వారి కిరాయిలు ప్రభుత్వానికి చెందుతున్నాయా అనే ఆరోపణలు ఎక్కువగానే వినిపిస్తున్నాయి.

## ఆర్టీసీ బస్సు పునః ప్రారంభం

చేర్యాల ప్రజాజ్యోతి : చుంచనకోట నుండి వీరన్నపేట వరకు మూడు కిలోమీటర్లు మట్టి రోడ్డు గుంతల మయమై గత మూడు నెలల నుండి ఆర్టీసీ బస్సు నిలిచిపోయిన దానిని సిపిఎం పోరాట ఫలితంగా అధికారులను స్పందింపజేసి రోడ్డు మరమ్మతులు చేపట్టి తిరిగి ఆర్టిసి బస్సు ను పునః ప్రారంభించడం జరిగిందని అధికారులకు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో సిపిఎం చుంచనకోట గ్రామ శాఖ కార్యదర్శి పండుగ యాదగిరి, సిపిఎం నాయకులు బోడిగం నర్సిరెడ్డి, కర్రే బాలరాజు, తరిగొప్పుల సిద్దులు, పాలమాకుల నర్సింలు, పండుగ అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి కి ఘన నివాళులు

టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరమని దేశం ఒక పెద్ద దిక్కుని కోల్పోయిందని ఆయన అన్నారు. సీతారాం ఏచూరి గారు విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ లో చేరి విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడేవారని ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఆయన ఉన్నత విద్యాని అభ్యసించారు. ఆ తరుణంలో యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా ఆయన పనిచేశారు. యూనివర్సిటీకి ఎమర్జెన్సీ సమయంలో ప్రధాని ఇందిరా గాంధీ గారు వైస్ ఛాన్సర్ గా వ్యవహరించిన సమయంలో ప్రధాన మంత్రి వీసీ గా ఉండకూడదని విద్యార్థుల తరపున అభ్యర్థనని ఆమెకు విన్నవించారు. ఆమె చేత సైతం రాజీనామా చేయించారు. మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తిగా నిత్య విద్యార్థిగా ఎప్పుడు పుస్తకాలను చదువుతూ ఎంతోమందికి ఆదర్శంగా ఆయన నిలిచారని తెలియజేశారు. దేశం మంచి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, మార్క్సిస్టు



మహనీయుడు సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు జిల్లా కమిటీ తరఫున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బస్వరాజు, హాస్టల్ కమిటీ సభ్యులు రాజు,కిరణ్,సంతోష్, నాని, క్రాంతి, ప్రసాద్, ప్రవీణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆరూర్ శ్రీ చిత్తశుద్ధి యోగి తపస్విని బాల యోగిని అక్క మహాదేవి శబరిమాత

శ్రావణ మాస మౌన అనుష్టాన దీక్ష విరమణ మహోత్సవం

జహీరాబాద్,సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆరూరు గ్రామ సమీపంలో



వెలిసియున్న శ్రీ శ్రీ చిత్తశుద్ధి యోగి తపస్విని బాలయోగి అక్క మహాదేవి శబరిమాత శ్రావణ మాస మౌన అనుస్థానా దీక్ష విరమణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ బాల యోగి అక్క మహాదేవి శబరిమాత ఆశ్రమంలో భక్తులు మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి శ్రావణమాసంలో అనుష్టాన తపస్సులోకి వెళ్లి 41 రోజుల తర్వాత మౌన అనుస్థాన దీక్షలో నిమగ్నమై ఉంటారు. సెప్టెంబర్ 14 ఈ రోజు శనివారం ఉ. 9.25 నిముషాలకు రుద్రాభిషేకము లక్ష పుష్పార్చనలతో దీక్ష విరామం చేశారు. అనంతరం ఆశ్రమం నుండి పల్లకి సేవలో బాలయోగిని అక్క మహాదేవి భక్తులు భాజా భజంత్రీలతో కోలాటాలతో ఆటపాటలతో భారీ సంఖ్యలో ఘనంగా ఊరేగింపులతో పాదపూజతో సత్కరిస్తారు. అమ్మ దీక్ష విరమణ సమయంలో రెండు రోజులు భజన కీర్తనలతో ఆశ్రమానికి మారుమోగిస్తారు. శ్రీ చిత్తశుద్ధి బాలయోగి అక్కమహాదేవి షబీర్ మాత ప్రజల బాగోగుల గురించి ఆయురారోగ్యాల గురించి హిత బోధన చేస్తూ ఉంటారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న అన్నదాన ప్రసాదాలు స్వీకరిస్తారు. అమ్మవారి భక్తులు మన తెలంగాణ రాష్ట్రంలో ఉండే కాకుండా ఇతర కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రం నుండి వచ్చి పూజలు నిర్వహిస్తారు. ఈ యొక్క కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామస్తులు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అమ్మ శబరిమాత బాలయోగి అక్క మహాదేవి తమ రైతులు తమ భక్తులు ఎల్లవేళలా సుఖ సంతోషా లతో ఉండాలని ప్రతి ఏటా మౌన దీక్ష స్మరిస్తూ ముల్లోక దేవతలను కోరుకుంటా రని ప్రజల యొక్క అభిప్రాయం. ఈ యొక్క కార్యక్రమానికి భక్తులు గ్రామస్తులు ఈ మహోత్సవంలో అందరు కలిసికట్టుగా వేడుకలు నిర్వహిస్తారు.

# మండలం లో ఉపందుకున్న సభ్యత్వ నమోదు

భాజపా తోనే అభివృద్ధి సాధ్యం

మండల ఇంచార్జి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి ) భారతీయ జనతా పార్టీకి సభ్యత్వ నమోదు లో గ్రామ గ్రామాన మంచి స్పందన వస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు, సభ్యత్వ నమోదు మండల ఇంచార్జి వాల్దాస్ మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామం ఎస్సి కాలనీలో యువత భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ వరిగుంతం గ్రామంలో ఎస్సీ కాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడానికి రాగానే కాలనీవాసులు ఆహ్వానించి బిజెపి సభ్యత్వ నమోదుకు మేము సైతం అంటూ ముందుకు రావడం పట్ల సంతోషంగా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బిఆర్ఎస్ జెండా మోసం, మొన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని చెప్పి నేటికీ ఆ హామీలు అమలు చేయకుండా మాటలకే పరిమితం అవుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించి మాటల గారడితో ప్రజలను మోసం చేశారు కానీ . ఎస్సీ కాలనీలో సుమారుగా 150 ఇళ్ల వరకు నివాస గృహాలు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం,కాలనీలో గత నాలుగు నెలలుగా నీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తుండటం బాధాకరమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా శ్రేయస్సు కోరి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఉచిత బియ్యం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ యువజన పథకం, స్వచ్ఛభారత్, గ్రామ పంచాయతీల అభివృద్ధి, సిసి రోడ్లు తదితర పథకాలు ప్రజల ఎదుట కనిపించడంతో రోజు రోజుకు బిజెపి ఆదరణ పెరగడంతో సభ్యత్వ నమోదుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, అరుణ్



గౌడ్,కృష్ణ ,మానయ, బిజెపికార్యకర్తలు,మహేష్,సంగమేశ్వర, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, వార్డు మెంబర్లు ప్రేమయ్య, తుడుం శీను , సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులు

అర్బన్ మీడియా పాయింట్ ను ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే



హరీష్ రావు అన్నారు. శనివారం అర్బన్ కార్యాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ (అర్బన్ ప్రెస్ క్లబ్) కార్యాలయాన్ని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించి నూతన కమిటీని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఐక్యతకు మారుపేరుగా నిలుస్తూ సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి జర్నలిజంలో మరింత రాణించాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అర్బన్ మీడియా కమిటీని అభినందించారు. జర్నలిస్టులపై అనేక నిర్బంధాలు దాడులు జరుగుతున్నాయని ఇది సమాజ ఉనికికే ప్రమాదంగా మారుతుందని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదరించాలని అన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ అర్బన్ మీడియా జర్నలిస్టులు దినదినాభివృద్ధి చెందడం ఆనందంగా ఉందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ సంపత్ రెడ్డి,ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు రంగాచారి, టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి సీనియర్ జర్నలిస్ట్ లు రమణారావు,నాయిని సంజీవరెడ్డి, రంగదాంపల్లి శీను, కత్తుల శ్రీనివాస్ రెడ్డి,అరుణ్ కుమార్,రాజు, మజ్జు,పాండు,శ్రీనివాస్, భాస్కర్,రాజు,సాజిద్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇంద్ర,సాయి, సిద్దిపేట అర్బన్ జర్నలిస్ట్ కమిటీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కెమ్మసారం శ్రీనివాస్, కోశాధికారి బి.శ్రీనివాస్, ఆఫీస్ ఇంచార్జ్ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సతీష్,స్వామి గౌడ్, అరుణ్,సంతోష్, శ్రీనివాస్,మహేష్,రమేష్, అంకుష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవిని హాస్పిటల్ ప్రారంభించిన మధు సూదన సాయి

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : కొండపాక మండల కేంద్రంలోని సత్యసాయి కళాశాల ఆవరణలో సత్యసాయి సంజీవని శిశు హృదయ సంబంధిత హాస్పిటల్ ను సద్గురు శ్రీ మధుసూదన సాయి, ప్రభుత్వ మాజీ సలహాదారు కె.వి.రమణ చారి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన సాయి మాట్లాడుతూ.. దేశ విదేశాల్లో ఎంతోమంది పేద ప్రజలకు ఉచిత విద్య , వైద్యం అందజేస్తున్నామని తెలిపారు. కొండపాకలో శిశు హృదయ హాస్పిటల్ ద్వారా చిన్న పిల్లలకి గుండెకు సంబందించిన శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సత్య సాయి ట్రస్ట్ ఏర్పాటు చేయడానికి సహకరించిన మాజీ మంత్రి హరీష్ రావు, ట్రస్ట్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించడానికి కృషి చేసిన రమణ చారిలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న ఇంటర్ కళాశాలతో పాటు యూనివర్సిటీ గా ఎదిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రముఖులు జిల్లా మండల స్థాయి ప్రజాప్రతినిధులు కళాశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణం లో నిమజ్జన ఉత్సవాలు జరుగాలి

అధిక శబ్దాలను వెలువరచే డీజేలు ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తాం

వినాయక నిమజ్జనం లో లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) అధిక శబ్దాలను వెలువరచే డీజే ఉపయోగిస్తే, డీజే వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ.. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయక చవితి మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. అలాగే నవరాత్రులు దగ్గర పడుతున్నందున నిమజ్జనాల ఊరేగింపు సమయంలో తక్కువ శబ్ద



కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో గాని, నిమర్జనం రోజున గానీ అధిక శబ్దాలను వెలువరచే డీజే లను వాడవద్దని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మాత్రమే తక్కువ డేసిబుల్స్ స్పీకర్లను వినియోగించాలి. అధిక శబ్దాల వల్ల గుండెపోటు వచ్చి చనిపోతున్నారని ఊరేగింపులు ఆనందకర వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. అలాగే ఈ మధ్య కాలంలో వినాయక నవరాత్రి ఊరేగింపు సమయంలో వినాయకుడి ముందు అధిక వెళుతురును ఇచ్చే లేజర్ లైట్ షో ఏర్పాటు చేస్తున్నారని వాటివల్ల వినాయకుడి ముందు నృత్యం చేసే వారి కళ్లలోకి ఆ లేజర్ కిరణాలు పడి కళ్ళు పోయే ప్రమాదం ఉన్నదని కావున ఎట్టి పరిస్థితుల్లో లేజర్ షో, లేజర్ లైటింగ్ కి అనుమతి లేదని అలా కాదని ఎవరైనా లేజర్ షో, లేజర్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ఏర్పాటు చేసిన వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కావున పై విషయాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ వారి సూచనలు పాటించి ఏలాంటి ప్రమాదాలకు గురికాకుండా మండపాల నిర్వాహకులు చూసుకోవాలని, పండగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

## సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గానికి అనగారిన వర్గాలకు తీవ్రం లోటు

జగదేవపూర్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి) సిఐటియు, కెవిపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం మునిగడప లో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గాలకు అణగారిన కులాలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. దేశంలో దళితులు మహిళలు మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని వాటన్నిటికీ రక్షణగా ఏచూరి గారి నిలబడ్డారని రాజ్యాంగ విలువల కోసం రక్షణ కోసం దేశంలోని లౌకిక పార్టీలను ఏకం చేసి ప్రజాస్వామ్య హక్కుల కోసం నిలబడ్డారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని భారత రాజ్యాంగం రక్షణ కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మరాటి బాలస్వామి, దుర్గయ్య ,సతీష్ సిఐటియు నాయకులు కనకయ్య యాదగిరి కనుకవ్వ



వెంకటచారి ప్రశాంత్ రాజు మణమ్మ కిష్టయ్య నర్సింలు యాదగిరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయూ మండల అధ్యక్షుడిగా వెంకట్రామ్ రెడ్డి

జగదేవపూర్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి) పిఆర్టీయూ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షుడిగా చిలుకూరి వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాత్లావత్ బొద్దు నాయక్, అసోసియేట్ అధ్యక్షులుగా నగేష్, ఉపాధ్యక్షులుగా భగవాన్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా అనురాధ, కార్యదర్శిగా రంజిత్ కుమార్, మహిళా కార్యదర్శులుగా విజయలక్ష్మి, గోపికళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల పిఆర్టీయూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. మూడోసారి తనను ఎన్నికున్న సందర్భంగా పిఆర్టీయూ జిల్లా, రాష్ట్ర అధ్యక్షులులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రఘురాములు, మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ మాధవరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, అనసూయ, శ్రీనివాస్, స్వామి, ఎన్నికల అధికారులు వేమారెడ్డి, నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

పరిగి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలో వినాయక నిమజ్జనానికి లక్నాపూర్ కు వెళ్లే రహదారిలోని ఏర్పడినటువంటి గుంతలను పూడుస్తున్న పనులను మున్సిపల్ చైర్మన్ ముకుంద



అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగే శోభయాత్రకు ఎటువంటి సమస్య లు తలెత్తకుండా పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఏర్పడినటువంటి గుంతలను జెసిబి సహాయంతో చదను చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేష్ యాదవ్ నాయకులు ముకుందాం పురపాలక శానిటేషన్ విభాగం వినోద్, జగన్, శోభన్ ఆయా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడు తెగిపోతుందో తెలియని పరిస్థితిలో ఉన్న తూము

మోమిన్ పెట్ 14 (ప్రజా జ్యోతి ) మూమెంట్ పేట్ మండల్ దుర్గం చెరువు చెరువు పొలిటిపోవడం వలన గ్రామస్తులకు చాలా పంట నష్టాలు జరిగాయి అంతేకాకుండా తూము ఎప్పుడు తీరిపోతదో తెలియని పరిస్థితిలో ఉంది రైతులు పొలాలకు వెళ్లాలన్న తూము దగ్గరకు వెళ్తే ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని పోతున్నారు చాలాకాలం క్రిందట దీని నిర్మించారు తూము మధ్యలో నుంచి వాటర్ లీక్ అయి బయటకు వస్తున్నాయి భయంకరమైన పరిస్థితిలో ఉన్న తూము వర్షాకాలం వచ్చినప్పుడు కూడా అధికారులు వచ్చి చెరువు గాని తూము





గాని ఏనాడూ చూడలేదు 70 సంవత్సరాల కిందట నిర్మించిన తూము అధికారులు దీనిపైన చర్య తీసుకోవాలని కోరుతున్నారు లేదంటే మేమే స్వయంగాకలెక్టర్ దగ్గరికి వెళ్తామని గ్రామస్తులు చెప్పడం జరిగింది గణేష్ నిమజ్జనానికి చెరువు దగ్గర కరెంటు సదుపాయం లేదు అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని రైతులు గ్రామస్తులు అధికారులను కోరడం జరిగింది

## నూతన పిసిసి అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

యాలాల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ గౌడ్ ను యాలల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలతో కలిసి శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. రాష్ట్రం కాంగ్రెస్ నాయకత్వంలో మహేష్ గౌడ్





సారథ్యంలో మరింత ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా అభిలాషించారు. అనంతరం వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అభ్యసిస్తున్నామని ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ ఘాతానికి బలి అయినా రెండు ఎద్దులు.

నవబుపేట్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) విద్యుత్ ఘాతానికి బలి అయినా రెండు ఎద్దుల సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు జూకనల్ల వెంకటరెడ్డి, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... రోజువారి లాగా ఎద్దులను మేత మెయ్యడానికి పరిసర ప్రాంతాలలో ఎద్దులను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదే క్రమంగా శుక్రవారం రోజు ఎద్దులు మేస్తూ ఉండగా పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లి మేత వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి అన్నారు. వాటి విలువ దాదాపు లక్ష రూపాయలకు పైగా ఉంటుందని తెలిపారు. అప్పు చేసి ఎద్దులను కొనుగోలు చేసిన నాకు తీవ్ర నష్టం కలిగిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల చుట్టూ కంచె వేయాలని కోరారు.



## ఎబ్బనూరు చెరువు దగ్గర నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

ధారూర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) 17వ తారీఖున జరగబోయే వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికారాబాద్ పట్టణ ప్రజలందరూ సహకరించాలని, ఆరోజు మధ్యాహ్నం 3 గంటల లోపే న్యూ గంజ్ కు గణనాథులు వచ్చేలా చూడాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్



చిగుళ్లపల్లి మంజుల రమేష్ కోరారు. వినాయక నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా శనివారం నాడు నిమజ్జనం రూట్ మ్యాప్ ను పరిశీలిస్తూ పట్టణంలోని వివిధ వార్డులతో పాటు ఎబ్బనూరు చెరువు దగ్గర చేసిన నిమజ్జనం ఏర్పాట్లను చైర్ పర్సన్ గారు ఉత్సవ కమిటీ నాయకులు,మున్సిపల్ అధికారులు,పోలీస్ అధికారులు,ఆర్అండ్ బి ఎలక్ట్రికల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... నిమజ్జనం ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలని.. ఎక్కడ ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్ల మరమ్మత్తు పనులు, విద్యుత్ వైర్లు కిందకి ఉండడం, షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. అలాగే ఎబ్బనూరు చెరువు దగ్గర గణనాథుల నిమజ్జనం కోసం మున్సిపల్ నిధులతో 2 క్రేన్లు,భారీ కెట్స్, లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు. నిమజ్జనం సమయంలో చెరువు దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్,హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి,ఉత్సవ కమిటీ కన్వీనర్ కృష్ణ పంతులు, ఉత్సవ కమిటీ నాయకులు కే.పి రాజు,వివేకానంద్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ నాగరాజు,ఎలక్ట్రికల్ ఏఈ పూర్ణచంద్రరావు,ఆర్ అండ్ బి వర్కింగ్ స్పెక్టర్ నర్సింలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు సాగర్,ప్రభు,మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఫోన్ 16 విడుదల కోసం ఇమాజిన్ యొక్క ప్రత్యేకమైన ఆఫర్‌లతో

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): యాపిల్ యొక్క ప్రీమియం పార్టనర్, భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన యాపిల్ నిపుణుడు, ఇమాజిన్ బై యాంపుల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫోన్ 16 ఆవిష్కరణ కోసం ఉత్తేజకరమైన కొత్త ఆఫర్‌లను ప్రకటించినందుకు సంతోషంగా ఉంది. "మోర్ విత్ ఇమాజిన్" క్యాంపెయిన్ కింద, కస్టమర్‌లు సెప్టెంబర్ 13 నుండి 19వ తేదీ వరకు ఐఫోన్ 16ని కేవలం రూ. 5,000తో ప్రీ-బుక్ చేసుకోవచ్చు,అసిక్స్,బోస్,మింత్రా,స్విగ్గి వంటి బ్రాండ్‌ల నుండి అద్భుతమైన వోచర్‌లు,రివార్డ్‌ల శ్రేణిని ఆస్వాదించవచ్చు. ఈ ప్రత్యేక ప్రచారంలో భాగంగా,ఐఫోన్ ప్రేమికులకు తాజా సాంకేతికత కంటే ఎక్కువ ఇమాజిన్ అందిస్తుంది. ఈ ప్రచారం, భారతదేశంలోని యాపిల్ అభిమానులకు అదనపు విలువను మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇమాజిన్ ఎల్లప్పుడూ సాంకేతికత కంటే ఎక్కువ, మరపురాని అనుభవాలను అందించడానికి కట్టుబడి ఉంది. ఐఫోన్ 16 ఆవిష్కరణ సందర్భంగా, మోర్ విత్ ఇమాజిన్ ప్రచారం గురించి మేము సంతోషిస్తున్నాము అని ఇమాజిన్ వద్ద రిటైల్, సీబీఓ,పార్ధ సారథి భట్టాచార్య అన్నారు. ఇమాజిన్ వద్ద, మేము కేవలం రిటైల్ భాగస్వామి కంటే ఎక్కువ. కస్టమర్‌లకు ఉత్పత్తికి మించిన అసమానమైన అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. మోర్ విత్ ఇమాజిన్' ప్రచారాన్ని ప్రారంభించడంతో, మేము ఐఫోన్ ఔత్సాహికులకు తాజా ఐఫోన్ 16 యాక్సెస్‌ను అందించడమే కాకుండా వారికి ప్రత్యేకమైన ఆఫర్‌లు,సేవల శ్రేణిని అందిస్తున్నాము. ఆశ్చర్యం మరియు ఆనందాన్ని కలిగించే అంశాన్ని జోడించడానికి, ఈ కాలంలో ఐఫోన్‌ను ప్రీ-బుక్ చేసి కొనుగోలు చేసే కస్టమర్లందరికీ లక్కీ డ్రాను ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము, వారి పరికరం ధరను పూర్తిగా తిరిగి పొందే అవకాశాన్ని ఇది అందిస్తోంది. మా కస్టమర్‌లకు మరింత విలువను సృష్టించి, ఇమాజిన్‌తో వారి ప్రయాణాన్ని




అసాధారణంగా తీర్చిదిద్దాలని మేము విశ్వసిస్తున్నాము.. అని అన్నారు. ఈ ప్రమోషన్ అంచనాలను అధిగమించడానికి మరియు కేవలం ఒక ఉత్పత్తి కంటే ఎక్కువ డెలివరీ చేయడానికి ఇమాజిన్ యొక్క అంకితభావాన్ని వెల్లడిస్తుంది. చిరస్మరణీయమైన మరియు బహుమతితో కూడిన సమగ్ర అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రత్యేక ఆఫర్ బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, గోవా, గ్వాలియర్,కేరళలోని పలు నగరాల్లోని 45 ఇమాజిన్ యాపిల్ స్టోర్‌లలో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## యెన్కెపల్లి వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్

### గౌండ్ల సంగం మండల ఉపాధ్యక్షులు అల్లం సత్యనారాయణ ఆధ్వర్యంలో వినాయకుని పూజ

మొయినాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి లో చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ పమేనా భీమ్ భరత్ మాట్లాడుతూ.... తొలి పూజను అందుకునే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజల అందరిపైన ఉండాలని. అన్నారు. విఘ్నేశ్వరుని కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆ భగవంతుడు అందరిని చల్లగా చూడాలని. భీమ్ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి మాజీ సర్పంచ్ న్యాలాటి





చందన చంద్రయ్య. మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తమాలి మాణయ్య .గ్రామ అధ్యక్షుడు న్యాలాటి రాజేష్. న్యాలటి చిట్టి బాబు. అల్లం వెంకటేష్ గౌడ్. అల్లం సత్యనారాయణ గౌడ్. అల్లం శివరాం ప్రసాద్ గౌడ్ (రాజు) కావలి రమేష్ ముదిరాజ్. జెల్లెల్ల మహిపాల్ యాదవ్. ఆంజనేయులు గౌడ్. సురేష్ గౌడ్. భిక్షపతి ముదిరాజ్. వెంకటేష్ ముదిరాజ్. ప్రభాకర్ గౌడ్. శ్రీశైలం యాదవ్. శివ యాదవ్. రవి శ్యామ్. రాహుల్ గౌడ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ చంద్రశేఖర్ రెడ్డి



కల్హేర్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రము కంగ్టి పోలీస్ సర్కిల్ పరిధిలోని కల్హేర్, సిర్గాపూర్ కంగ్టి మండలల్లో నిర్వహించే గణేష్ నిమజ్జనం కార్యక్రమాల్లో ఎలాంటి అవ్వాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని చెరువు గట్ల పైన వాగుల దగ్గర పోలీస్ యొక్క నిఘంటుందని మరియు రెవెన్యూ వారి యొక్క సహకారం ఉంటుందని నీటి లోతును గమనించి గణేష్ నిమజ్జనాన్ని జాగ్రత్త వహించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని గణేష్ నిర్వాహకులకు మరియు యువకులకు ప్రత్యేకంగా విన్నవించారు సీఐ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. వినాయక నిమజ్జనంలో ప్రజలందరూ భక్తిశ్రద్దాలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. వినాయక నిమజ్జన ఊరేగింపులో డీజేకి సౌండ్ కి అనుమతి లేదని చెప్పారు కావున పోలీసుల సహాయ సహకారాలు అన్ని పుచ్చుకోవాలని అధిక్రమాలు పాటించిన వారికి చట్టరీత్యా వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు

## యెన్కెపల్లి లో గణేష్ నవరాత్రులలో రంగురంగులతో ఆకర్షణీయమైన మండపాలు

### జీవన్ గూడ గోల్డెన్ యూత్ గణేష్ మైసమ్మ టెంపుల్

మొయినాబాద్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) గణేష్ నవరాత్రులు వచ్చాయంటే వివిధ రకాల గణేష్ ప్రతిమలను



మండపాల్లో ప్రతిష్టించడం చూస్తూ ఉంటాము. చూడగానే అబ్బుర పరిచే విధంగా గణనాధులను రంగురంగుల అలంకారణలో తయారు చేస్తుంటారు. అటువంటిది మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మరియు యెన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్ గూడ లో వివిధ బస్తీళ్లలో రకరకాల ఆకారంలో ఉన్న విఘ్నేశ్వరులను చూసి ఆశ్చర్యపోతున్నారు. గ్రామంలో రకరకాల ఆకారంలో తయారుచేసిన గణపతులను బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రతి గల్లీ గల్లీలో వినాయక మండపాలు. ఎన్ని మండపాలు ఉన్న నిమజ్జనం ఒకే రోజు ఐక్యమత్యం గా నిమర్జనం జరుపుకునే గ్రామం యెన్కెపల్లి ఈ గ్రామం కోసం చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు చర్చించుకుంటారు.

## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, శివాజీ నగర్, ఆదర్శ నగర్, ఆదర్శ నగర్ రోడ్డు





నెం1, నల్లగండ్ల హుడా, సుదర్శన్ నగర్, పలు గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు శే రి లి ం గ ం ప ల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నిర్వహించారు. శివాజీ నగర్ లో శ్రీనివాస్ గౌడ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమములో పాల్గొని స్వయంగా కార్పొరేటర్ వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించి భక్తి పాటలతో ఎలాంటి గొడవలు లేకుండా వినాయకుని నిమజ్జనం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రామ్ మోహన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, వినయ్ గణేష్ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతన టీపీసీసీ ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

బషీరాబాద్ సెప్టెంబర్14 ప్రజా జ్యోతి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వం సలహాదారులు నియమితులైన కేశవరావును,రాష్ట్ర వ్యవసాయ శాఖ





సలహాదారులుగా ప్రమాణస్వీకారం చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, వారిని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో, బషీరాబాద్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జి మాధవరెడ్డి,నవాంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అబిబ్, పెద్దేముల్ మండల అధ్యక్షుడు గోపాల్, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్, బషీరాబాద్ మండల్ కురువ సంఘం ఉ పాధ్యక్షుడు మాణిక్ రావు, శంకర్ రెడ్డి శ్రీనివాస్, భీమప్ప,తదితరులు పాల్గొన్నారు.

## విఠలాపూర్ గ్రామంలో గణపతి మండపంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 14 : చౌడాపూర్ మండల పరిధిలోనీ విఠలాపూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ గణపతి మండపం దగ్గర



భక్తులకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పండుగ చెన్నయ్య,అంజయ్య కుటుంబ సభ్యులు.... ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో శ్రీ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల తిరుపతి,ఉడిత్యాల శ్రీనివాస్,గుండు చిన్న నర్సింలు,బూడిద బాల్ రాజ్,సురేష్,నర్సింహా, కుమార్,శేఖర్,చిన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన పిసిసి అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప

బషీరాబాద్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర నూతన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో



మర్యాదపూర్వకంగా వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శంకరప్ప కలిసి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకలాల్ నర్సింలు గౌడ్ పెద్దెముల్ మండల్ అధ్యక్షులు గోపాల్ యలాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమప్పగారు, బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, అజయ్ ప్రసాద్, దారా సింగ్ పిసిసి సెక్రెటరీ, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ గారు. హబీబ్ లాల్ తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాణిక్ రావు, శ్రీహరి, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ మాజీ చైర్మన్. తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ డ్రైవర్ తో గొడవపడ్డ వ్యక్తిపై కేసు నమోదు

బషీరాబాద్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి తేదీ 10.09.2024 నాడు సాయంత్రం 0700 గంటల సమయంలో తాండూరు నుండి జీవన్గి వచ్చే బస్సు నంబర్ %జూ 34 నూ% 5556 బషీరాబాద్ బస్టాండ్ వద్ద నిలబడి ఉండగా బస్సుకు ఎదురుగా బషీరాబాద్ గ్రామానికి చెందిన జాదవ్ నవీన్ తండ్రి యమ్య నాయక్,వయస్సు: 35, వ్యక్తి బస్సుకు అడ్డుగా నిలబడి డ్రైవర్ మరియు కండక్టర్ తో గొడవ పడి వారి విధులకు ఆటంకం కలిగించి నాడు. అట్టి విషయంలో ఈరోజు బస్ కండక్టర్ బోయపల్లి సాయిరాం తండ్రి వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. బషీరాబాద్ ఎస్ఐ గపార్ తెలిపారు .

## నూతన అయ్యప్ప టెంపుల్ ప్రతిష్టాపనకు విగ్రహాలు

### బషీరాబాద్ తెచ్చేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు

బషీరాబాద్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప టెంపుల్ కు ప్రతిష్టాపించనున్న దేవతమూర్తులను రాతి విగ్రహాలను అయ్యప్ప స్వామి ఆలయం పూర్తి కాబోతుంది కాబట్టి మాజీ శాసనసభ్యులు ఎం నారాయణరావు పర్యవేక్షణలో విగ్రహాల కోసం తమిళనాడు రాష్ట్రం మహాబలిపురం ఆలయ కమిటీ వారు వెళ్లి అట్టి విగ్రహాలకు వినయ్ గురుస్వామి, వసంత గురుస్వామి, సాయిలు గురుస్వామి ఆలయ కమిటీ చైర్మన్, వడ్డే శ్రీనివాస్ గురు స్వామి, పవన్ గురుస్వామి, విశ్వనాథ్ గురుస్వామి, లింగేష్ గురుస్వామి పూజా కార్యక్రమం ముగించుకొని, అట్టి విగ్రహాలను బషీరాబాద్ నూతన టెంపుల్ కు తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు.



## పరామర్శ

కోరుట్ల, సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణానికి చెందిన జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.వకీల్



మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం రోజున బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్టర్ రఘు వెంట టిఎన్జివో నాయకులు మహమూద్,యువజన నాయకుడు అజరోద్దీన్ తదితరులున్నారు.

## ఆల్ఫోర్స్ లియో క్లబ్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స అవగాహన శిబిరం: డా లతీష్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

అనుకోని దుర్ఘటన, ప్రమాదం జరిగినపుడు ఆ వ్యక్తి ప్రాణాలను నిలపడానికి ఆసుపత్రికి చర్చే క్రమంలో సత్వరమే చేయాల్సిన ఉపశమన చర్య ప్రథమ చికిత్స అని డా లతీష్ రెడ్డి అన్నారు.శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినం సందర్భంగా లియో క్లబ్ ఆఫ్ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స అవగాహన సమావేశంలో డా, లతీష్ రెడ్డి మాట్లాడుతూ గుండె సడెన్గా ఆగినపుడు చేయాల్సిన సిపిఆర్ లేదా, కార్డియోపల్మొనరీ రిససిటేషన్ ప్రక్రియ ప్రాధాన్యన్ని చేసే పద్ధతిని ప్రయోగపూర్వకంగా చేయడం అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న లయన్ కెప్టెన్ డా,బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాము కాటు, శరీరం కాలిపోవడం, కుక్క కాటు, గాయాలు కావడం, ముక్కు నుంచి రక్తం కారడం కరెంటు షాక్ తగలడం లాంటి సందర్భాల్లో చేయాల్సిన ప్రథమ చికిత్స విధానాలను ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాలని, దీని ద్వారా తమ జీవితకాలంలో మరొక ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు.ఆల్ఫోర్స్ కళాశాల చైర్మెన్ వి,రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ లేదా డిగ్రీ స్థాయిలో ప్రథమ చికిత్సలోని మౌలిక అంశాలను పాఠ్యాంశంగా చేర్చాలని సూచించారు. ఈ సందర్భంగాలియో క్లబ్ సభ్యురాళ్లు అడిగిన పలు ప్రశ్నలకు డా, లతీష్ రెడ్డి సరళ, సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఎం సత్యనారాయణ రావు, లయన్ పి సురెందర్, లయన్ ఎం మహేందర్లతో పాటు లియో కనక్ ముందడా, లియో ముస్కాన్ ఫాతిమా, రెనీ ఆసుపత్రి పాలనాధికారి లయన్ ఎం అరవింద్, ఆసుపత్రి సిఈఓ పవన్, హాస్పటల్ సిబ్బంది, 180 మంది లియో సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో భాగంగా యస్.ఆర్. ఆర్ డిగ్రి కాలెజ్ వాకర్స్ ముఖాముకి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

"అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ముఖాముఖి ఆరోగ్యంగా జీవించడం వలన కార్యకలాపాలను చాలా ఉత్సాహంగా నిర్వర్తించవచ్చని,విధులను చాలా సంతోషంగా నిర్వర్తిస్తామని కరీంనగర్, నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ నియోజక వర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా వి. నరేందర్ రెడ్డి స్థానిక యస్.ఆర్.ఆర్ డిగ్రి ,పి.జి కళాశాల మైదానంలో శనివారం ఉదయం వాకర్స్ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.



ఈ సందర్భంగా వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని,వ్యాయామం చేస్తున్నారని తెలుపుతూ వ్యాయామంలో అత్యంత కీలకమైన వాకింగ్ కు చాలా మంది ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా దానిని వారి రోజువారి కార్యకలాపంగా చేసుకున్నారని చెప్పారు.

ముఖాముఖిలో భాగంగా పలువురు వాకర్లతో సమావేశమై రాబోయె పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మద్దతు తెలుపాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తను ఎన్నికలలో పోటీ చేస్తున్నానని చెప్పారు.విద్యారంగంలో అపార అనుభం కల్గినవాడిగా, జూనియర్ కళాశాలలు ఎదురుకుంటున్న పలు సమస్యలను పరిష్కరించడానికై,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ ముఖాముఖిలో భాగంగా ఆయనా వాకర్స్ అందరిని కలిసి వారి అభ్యర్థిత్వాన్ని తెలిపారు. అందుకు గాను వారందరు మీకే మద్దతిస్తామని హామి ఇవ్వడమే కాకుండా ప్రచారంలో సైతం ముందుంటామని మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, సేవసంస్థల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు, సుమారు 250 మంది వాకర్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొని వారి అభ్యర్థిత్వాన్ని తెలిపి ముందస్తుగా అభినందనలు తెలియజేశారు.

## బిజెపి నాయకురాలు బండారు గాయత్రీ దేవి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు.

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

కరీంనగర్ నగరపాలక సంస్థ 32వ డివిజన్ లో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణ మరమ్మతుల కోసం స్థానిక బిజెపి నాయకురాలు బండారి గాయత్రి దేవి, కార్యకర్తలు ముందుకు వచ్చారు.ముఖ్యంగా డివిజన్లో అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులతో స్థానిక ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి,పూర్తిగా గుంతల మయంగా మారిన అధికారులు ఎలాంటి చర్యలు చేపటకపోవడంతో బండారు గాయత్రి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యకర్తలు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారిపై ఉన్న గుంతలను కాంక్రీట్ డస్ట్ తో మూసివేశారు. ప్రధానంగా సోమవారం రోజున జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది , అసౌకర్యం తలెత్తకుండా ఉండేందుకు తమ వంతు ప్రయత్నం చేశామని గాయత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు కార్యకర్తలు తాడూరి కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, వినోద్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కుబేర లక్ష్మీ గణపతి ముప్పై అయిదు లక్షల అరవై వేల కరెన్సీ తో ప్రత్యేక అలంకరణ

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

నగరంలోని విద్యానగర్ ప్యారిస్ లైన్ శ్రీ ఉమాపుత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం, శనివారం, ఆదివారం, 35,60,000 రూపాయలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ ఉమాపుత్ర ఉత్సవ కమిటీ చైర్మన్ కోట సతీష్ కుమార్ మాట్లాడుతూ.. పోయిన సంవత్సరం కూడా 20 లక్షలతో అలంకరించామని, ఈసారి 35 లక్షల 60,000 వేల కొత్త కరెన్సీ తో ప్రత్యేకంగా అలంకరించామని అన్నారు.

ఈ యొక్క మండపంలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా విద్యానగర్, ప్యారిస్ లేన్ గణనాథుని రోజువారి కార్యక్రమాలు ఇంస్టాగ్రామ్ లో, అన్ని వాట్సప్ గ్రూపులలో, మైత్రి లైవ్ ఇస్తున్నామని తెలిపారు.రోజు సాయంత్రం చాలామంది జనాలు వచ్చి ఆ యొక్క స్వామివారిని దర్శించుకుని హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండపం ముందు సెల్ఫీల కోసం బాహుబలి శివలింగం ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ చాలామంది సెల్ఫీ ఫోటోలు దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉ




మా పుత్ర కమిటీ సభ్యులు ఉన్నారు.



## ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

కోరుట్ల సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలో సంకల్ప విగ్నేశ్వరాలయము గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివపార్వతుల కళ్యాణ మహొత్సవం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహొత్సవము, గణపతి హొమము, అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకి తీర్థప్రసాదలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పురోహితులు ఫణీంద్ర శర్మ, ఇండియన్ యూత్ అధ్యక్షులు సుదవేని మహేష్ , కస్తూరి రమేష్ కోడూరి నరేష్ ,మహేష్ చింటూ,కార్తీక్, నాగరాజు,ప్రవీణ్,మనోజ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు

జమ్మికుంట,సెప్టెంబర్14( ప్రజా జ్యోతి): కొత్త నాయకులను సృష్టించేందుకు, కాంగ్రెస్ పార్టీ నెల రోజుల పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆగస్టు 16 నుండి యువజన కాంగ్రెస్లో అంతర్గత ఎన్నికలను కూడా నిర్వహించిందని గత నెల రోజుల నుండి నిద్రహారాలు మాని యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం సభ్యత్వాలు చేసి ఎన్నికల అంఖాన్ని పూర్తి చేసిన ప్రతి ఒక్క కార్యకర్త కి కాంగ్రెస్ యువజన నాయకులు చిన్నాల శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల్లో భాగంగా నాయకత్వ బలోపేతానికి వివిధ టీం లుగా పనిచేసిన భవిష్యత్ కార్యాచరణలో అందరం ఒక్కటి గా కలిసి పని చేయాలని అన్నారు..



## శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో మహా అన్నధానం

వీణవంక సెప్టెంబర్14:(ప్రజా జ్యోతి) గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించిన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద



కార్యక్రమం చేయడం జరిగింది.తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నమని మాకు సహకరించిన గ్రామ పెద్దలకు ప్రజలకు మహిళలకు యువకులకు కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే రోజుల్లో మరింత ప్రతిష్టంగా గణేశుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన మల్లాపూర్ యువకుడు

సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి జగిత్యాల్

మెట్పల్లి పట్టణంలోని సాయి శ్రీలక్ష్మి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జల చికిత్స నిమిత్తం %దీ% పాజిటివ్ బ్లడ్





అవసరమని డాక్టర్ చెప్పడంతో పేషంట్ కుటుంబ సభ్యులు డోనర్స్ కోసం వెతుకుతూ కుర్మా తిరుపతి బ్లడ్ ఫౌండేషన్ లి సుభాష్ అన్న కి సమాచారం తెలుపగా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో బ్లడ్ అవసరమని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పందించి బ్లడ్ దానం చేసిన లి సుభాష్ లి గారిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, పేషంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు. ప్రత్యేకంగా తిరుపతి రెడ్డి బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు

## ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వస్తున్నా

### పట్టభద్రులకు న్యాయం జరిగేలా పనిచేస్తా
### కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని ఆశిస్తున్నా
### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

జమ్మికుంట, సెప్టెంబర్14( ప్రజా జ్యోతి):

రాబోయే పట్టబద్దుల ఎన్నికల్లో తనకు పట్టభద్రులు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే సేవచేసి చూపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ల ఎన్ రోల్ కార్యక్రమం మొదలుపెట్టానని, డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన పట్టబద్రులందరూ ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓట్లు ఉన్న అభ్యర్థి కూడా మరోసారి ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు.నాలుగు జిల్లాల్లో సుమారు 20 లక్షల మంది పట్టబద్రులు ఉన్నారని, కేవలం లక్ష మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని మిగతా వారందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల అభివృద్ధి కోసం తాను గెలిచిన తర్వాత వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను చూసి ఆకర్షితునుడై కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నానని అన్నారు. యుపిఎస్సి తరహాలోనే టీపీఎస్సీలో కూడా ఖచ్చితమైన జాబ్ క్యాలెండర్ అమలయ్యేలా చూస్తానన్నారు...ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెండింగ్ లో ఉన్న డిఏ గురించి మాట్లాడి అమలయ్యేలా చూస్తానని, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా 12 నెలల జీతం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఆరోగ్య భరోసా ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను కూడా ఇప్పించేలా



ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. దీంతోపాటు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయని వాటన్నిటిని హైడ్రా తరహాలో తిరిగి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. తను కేవలం సేవాభావంతోనే రాజకీయాలలోకి వస్తున్నానని, 2018 లోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. ఆ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నానని, ఒకవేళ రాకపోయినా ఇండిపెండెంట్గనైనా పోటీ చేస్తానని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు...

## ఖనిలో ఘనంగా గణపతి హొమం

గోదావరిఖని , సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.ఈ ప్రాంతంలోని వివిధ ఏరియాలలో ఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన విఘ్ననాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు.సహ బంతి భోజనాలు హొమాలు నిర్వహించారు.శుక్రవారం స్థానిక తిలక్ నగర్



వాటర్ ట్యాంక్ వద్దగల దుర్గా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో కమిటీ చైర్మన్ దామోదర శర్మ నేతృత్వంలో అర్చనలు,అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి హొమం చేశారు.రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, కార్పొరేటర్లు బొంతల రాజేష్, కొమ్ము వేణు,ముస్తఫా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.సందర్భంగా తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, సదానందం,రాజేశ్వర్ రావు,శ్రీనివాస్,నారాయణ,నర్సయ్య,సాంబ రెడ్డి,మొండయ్య, అజయ్,ఉదయ్, శరణ్,కుమార్,సుజాత,సంధ్య,సునీత,లవీన పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల పనివేళలు మార్చాలి

### యుటిఎఫ్,ఎంజెపి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివింగ్ స్టన్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

కరీంనగర్ జిల్లా లోని టీఎస్, యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల కళాశాల



సందర్శించడం జరిగింది.గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్, జెఎల్స్, డిగ్రీ లెక్చరర్స్ కి గెజిటెడ్ హొదా కల్పించాలని టీఎస్,యుటిఎఫ్ ఎం జె పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివిన్ స్టన్ డిమాండ్ చేశారు.అలాగే గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, పాఠశాలల పని వేళల్లో మార్పు చేయాలని,ఆర్ట్ క్రాఫ్ట్ మ్యూజిక్,లైబ్రరియన్స్,స్టాఫ్ నర్స్ ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముల్కల కుమార్, జావేద్,టిఎస్ యూటీఎఫ్, ఎంజెపి వింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి సురేష్ కుమార్,సురేష్ గారు జిల్లా నాయకులు జాన్సన్,బట్టు హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న రెండు సంవత్సరాల బాలునికి రక్తదానం చేసి ఆదుకున్న ఆసరా ఫౌండేషన్

ప్రజాజ్యోతి, కరీంనగర్ టౌన్:



కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఇటీవల ప్రారంభించబడిన ఆసరా ఫౌండేషన్ ఆపదలో రెండు సంవత్సరాల బాలుడికి రక్తదానం చేసి ఆదుకుంది. ఈ మేరకు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం వాసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి నిహాంత్ (02) రక్తహీనతతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, బాలుడికి అత్యంత అరుదైన "ఏబి నెగిటివ్" రక్తం ఏర్పడిందన్నారు. బాలుడి సంబంధికులు తమ ఫౌండేషన్ సభ్యుడైన కొత్తపల్లి రూరల్ మండలం వన్నారం గ్రామానికి చెందిన జాడి అనిల్ ను సంప్రదించగా , ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారని తెలిపారు. అరుదైన రక్తాన్ని అందించి బాలుడికి ప్రాణదాతగా నిలిచిన అనిల్ ను సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపికృష్ణ, సభ్యులు కోలగాని శ్రీనివాస్, కే. ప్రవీణ్ కుమార్, జి. తిరుపతి, ఏం. రవి చందర్, ఎస్. నిఖిల్ తదితరులు అభినందించారు.

## టీ టైప్స్ లో టీ తాగుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వీణవంక సెప్టెంబర్14:(ప్రజాజ్యోతి)

మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అంత్యక్రియలో పాల్గొని తిరుగు



ప్రయాణంలో వీణవంక మండల కేంద్రంలోని టీ టైప్స్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలతో కలిసి టి త్రాగి పార్టీ పరిస్థితి పై అరా తీశారు.ఈయన వెంట ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ,సంగీతం శ్రీనివాస్ ఉన్నారు.మండల నాయకులు సాహెబ్ హుస్సేన్,శీలం సురేందర్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వీణవంక సెప్టెంబర్14:(ప్రజాజ్యోతి)

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్- హనుమకొండ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించడం చాలా సంతోషకరం అన్నారు.సీజన్ లో వచ్చే వ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీటిని మురికి గుంటలో నిలువ ఉంచరాదని అన్నారు.దీనితో దోమల వల్ల వచ్చే జబ్బుల గురించి సరైన అవగాహన ప్రజల్లో వచ్చినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా బాగుంటారు అన్నారు. శనివారం వల్భాపూర్ గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 185 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఇందులో వైద్య సిబ్బంది డాక్టర్ నిక్కత్, సుభాష్ పాషా,కృష్ణవేణి,కారోబార్ రాజశేఖర్,కోఆర్డినేటర్స్,సుమలత, స్వాతి పాల్గొన్నారు.



## సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని జవాన్ ఆత్మహత్య

భద్రాచలం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి

ఛత్తీస్‌గఢ్, సుక్మా జిల్లా,గదిరాస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శనివారం ఉదయం ఓ సీఆర్పీఎఫ్ జవాన్ తన సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ



సైనికుడు రెండు రోజుల క్రితమే సెలవు పెట్టి తిరిగి వచ్చాడు. ఆత్మహత్యకు గల కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. గత 20 రోజుల్లో రాష్ట్రంలో ఐదుగురు సైనికులు కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో 4 మంది చనిపోయారు. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం సిఆర్పీఎఫ్ 226 బెటాలియన్ సైనికుడు విపుల్ భుయాన్ అస్సాం నివాసి. అతన్ని గదిరాస్ క్యాంపులో ఉంచారు. శనివారం ఉదయం సైనికుడు శిబిరంలోని బాత్రూమ్‌కు వెళ్లి కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుల్లెట్ శబ్దం విని, తోటి సైనికులు వచ్చారు, కానీ అప్పటికే అతను మరణించాడు. సెలవుల నుంచి శిబిరానికి తిరిగి వచ్చినప్పటి నుంచి జవాన్ మనస్తాపానికి గురైనట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే, అతని సమస్య ,ఆత్మహత్యకు దారితీసిన కారణాలు వెల్లడి కాలేదు. సైనికుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## భద్రతా దళాల శిబిరంపై నక్సలైట్ల దాడి,

భద్రాచలం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు భద్రతా బలగాలపై భారీ దాడికి పాల్పడ్డారని, దీనిలో వారు యు బి జి ఎల్ (అండర్ బారెల్ గ్రెనేడ్ లాంచర్) నుండి 15 నుండి 20 గ్రెనేడ్‌లను కాల్చారు. కరుడుగట్టిన నక్సల్ కమాండర్ హిద్మా పూర్వీ





గ్రామంలో ఉన్న భద్రతా దళ శిబిరంపై ఈ దాడి జరిగిందని, సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ ఈ సంఘటనను ధృవీకరించారు. మరియు జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్వీ క్యాంపుపై దాడి జరిగిందని చెప్పారు. దాదాపు 15 నుంచి 20 మంది నక్సలైట్ల బృందం శుక్రవారం సాయంత్రం క్యాంపు సమీపంలోకి చేరుకుని అకస్మాత్తుగా దాడి చేసారు . భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని నక్సలైట్లు యుబిజిఎల్‌ను ఉపయోగించారు, అయితే భద్రతా దళాలు వెంటనే స్పందించి ఎదురు కాల్పులు జరిపాయి.గంటల తరబడి జరిగిన ఎన్‌కౌంటర్ తర్వాత నక్సలైట్లు పారిపోయారు.ఈ దాడికి భద్రతా బలగాలు ధీటుగా సమాధానమిచ్చాయి, ఆ తర్వాత, సైనికులు చుట్టుముట్టడం చూసి, నక్సలైట్లు అడవి మరియు చీకటిని ఉపయోగించుకుని తప్పించుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ కొన్ని గంటలపాటు కొనసాగింది, అనంతరం నక్సలైట్లు అక్కడి నుంచి పారిపోయారు. ఘటనా స్థలం నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, నక్సలైట్‌ల సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు నక్సలైట్ల దాడికి ధీటుగా జవాబిచ్చిన సైనికులు పూర్తిగా అప్రమత్తమయ్యారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ఏసిపి రఘు.

సత్తుపల్లి సెప్టెంబర్14 ప్రజా జ్యోతి.

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 15వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రామాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరు ఏసిపి అని శెట్టి



రఘు ప్రారంభించారు. సుమారు 4వేల మందికి ఏర్పాటు చేసినారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయతో 4వేల మంది భక్తులు భోజనం చేయడం ఆనందంగా ఉందని ,ప్రతి ఒక్కరిపై ఆయన ప్రేమ మెండుగా వుండి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ టీ. కిరణ్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు, ఉత్సవ కమిటీ కన్వీనర్ రతికంటి సత్యబాబు, గుడిమెట్ల గాంధీ, గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, పోలిశెట్టి శ్రీ శివకుమార్, దోసపాటి ప్రసాద్, గుండు ఉమామహేశ్వరరావు, కొత్తూరు కోటేశ్వరరావు, గుడిమెట్ల రామకృష్ణ, గాధంశెట్టి సతీష్ , వంటిపల్లి ఆదినారాయణ , గుడిమెట్ల ప్రసాద్, మల్లూరు దిలీప్, గుండు శ్రీనివాసరావు, వనమా నరేష్, గార్లపాటి సత్యనారాయణ, కాటేపల్లి దుర్గారావు, భక్తులు పాల్గొన్నారు .

## అన్నదాన కార్యక్రమం

పెనుబల్లి, సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి: పెనుబల్లి మండలం మండల పాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమమును శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద వైయస్సార్ సెంటర్ లో యువత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమును శ్రీ రాజ సాయి మందిర చైర్మన్ జన్నారెడ్డి నర్సింహా రెడ్డి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి బ్రదర్స్, సాంబ కుల శివ, భారంపూడి నరేంద్ర, ఓరుగంటి అజయ్, పడగల సతీష్, మంచినీళ్ళ వెంకటేశ్వరరావు, ఎడవల్లి వంశీ, వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలకు భక్తితో వితరణ

–విగ్రహాలు, బియ్యం అందజేస్తున్న సేనాపతి మురళీ కృష్ణ

ఇల్లందు, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి:

గణేష్ ఉత్సవాలకు భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సేనాపతి మురళీకృష్ణ తన భక్తిని చాటుకొని విగ్రహాలు, లడ్డులు, డబ్బులు, బియ్యం రూపంలో ఇచ్చి తన భక్తిని చాటుకుంటున్నాడు. 2024 వినాయక నవరాత్రులలో ఆయన ఎన్నో మండపాలకు ఉడుత భక్తిగా తనకు తోచిన సాయం చేయడం జరుగుతుంది.

మున్సిపల్ పరిధిలో గడి మైసమ్మ కమిటీ 3వ వార్డు జేబీఎస్ స్కూల్ వద్ద మండపానికి రూ. 15, 116, అన్నదానానికి బియ్యం అందజేశారు. అదేవిదంగా వాయువు సేన 3వ వార్డు ఎన్జిఓఎస్ కాలనీలో మండపానికి రూ.5016, సివిల్ లైన్ యూత్ 3వ వార్డులో గల మండపానికి విగ్రహం, బియ్యం, జవహర్ స్కూల్ లైన్ సివిల్ లైన్ 3వ వార్డు మండపానికి విగ్రహం పీఠం, గంగపుత్ర యూత్ 19వ వార్డు మండపానికి విగ్రహం అందించారు.

అంతేకాకుండా 19వ వార్డు మన హాస్పిటల్ వెనుక గల మండపానికి విగ్రహానికి 50 కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా పలు అన్నదాన కార్యక్రమాలకు బియ్యం అందచేసి గణేష్ మహారాజ్ పై తనకు ఉన్న భక్తిని చాటుకున్నారు. పలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని



భక్తులకు అన్నప్రసాదాలను ఆయనే స్వయంగా వడ్డించారు. కొన్ని గణేష్ ఉత్సవ కమిటీలు సేనాపతి మురళీ కృష్ణపై గౌరవంతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. తనకు దేవుడు ఇచ్చిన దానిని కొంతైనా దేవుడికి, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని సేనాపతి మురళీ కృష్ణ తెలిపారు.

## కమ్యూనిస్టు యోధుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, ధీరోదాత్తుడు సీతారాం ఏచూరి

కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో వక్తలు.

భద్రాచలం, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి :

కమ్యూనిస్టు యోధున్ని, గొప్ప రాజనీతిజ్ఞుణ్ణి ధీరోదాత్తుడు ని కోల్పోయామని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికే తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ధీరోదాత్తుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. కామ్రేడ్ ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి .నర్సారెడ్డి వందన సమర్పణ చేశారు. ముందుగా కామ్రేడ్





ఏ.జె.రమేష్ లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుండి వామపక్ష భావాలపై మొగ్గుచూపి మార్క్సిస్టు ఉద్యమంలోకి వచ్చి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై . 2005 నుంచి 2017 వరకు ఉత్తమ పార్లమెంటేరియన్ గా పార్లమెంటులో ఉన్నారని అన్నారు. సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా భారతదేశంలో మార్క్సిస్టు ఉద్యమాన్ని అనేక ఆటంకాలను అధిగమించి ముందుకు తీసుకుపోయారని అన్నారు. దేశ రాజకీయాలలో సెక్యులరిజం కాపాడేందుకు విశేషమైన కృషి చేశారని అన్నారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో, కామన్ మినిమం ప్రోగ్రాం తయారుచేసి బడుగు బలహీన వర్గాల ఎజెండాను రాజకీయ ఎజెండాగా మార్చిన మహానేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. తన మేధోశక్తితో దేశ రాజకీయాలలో ఒక చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అంతర్జాతీయ రాజకీయాలలో తనదైన శైలి ప్రదర్శించారని, క్యూబా అధ్యక్షుడు ఫెడరల్ కాస్ట్రోతో నిరంతరం చర్చలు చేసేవారని అన్నారు. ఆదర్శవంతమైన జీవనాన్ని సాగిస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు సాగిన సీతారాం ఏచూరి చిత్రపటా పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సంతాప సభలో డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, టీజేఎస్ నాయకులు తిప్పన సిద్దులు, సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, సిపిఐ భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, టి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మెహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ప్రచార కార్యదర్శి కొడాలి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ నాయకులు ఏ .సునీల్ కుమార్,లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రామలింగేశ్వర రావు, ఐలు జిల్లా అధ్యక్షులు ఎం వి ప్రసాద్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప, కొండ రెడ్డి సంఘం జాతీయ నాయకులు ముర్ల రమేష్,లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ చైర్మన్ సాయి సూర్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భద్రాద్రి ఆదివాసి సమితి నాయకులు పూనం వీరభద్రం, రవి వర్మ, కృష్ణ, సిటీ కేబుల్ అధినేత కోడూరు సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు ఏ వెంకటేశ్వర్లు, విజయ్ మాల మహానాడు నాయకులు దాసరి శేఖర్, అల్లాడి పాల్ రాజ్, మైనారిటీ నాయకులు మునాఫ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్, బాలాజీ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి జీవనజ్యోతి నాగరాజు శ్రీను లక్ష్మణ్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల ఏర్పాటు

గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాచలం, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను ఎస్పీ సందర్శించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,



శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాదామైనదని తెలియజేసారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తాం...

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు: చలమాల విట్టల్ రావు

పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన రైతాంగ సాయిధ పోరాటంలో జమీందారుల చేతుల్లో ఉన్న పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టిన ఘన చరిత్ర సిపిఐ ఎం దేనిని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠలావు పేర్కొన్నారు. పెనుబల్లి మండల




పరిధిలో టేకులపల్లి గ్రామ శాఖ మహాసభలను నిర్వహించారు. ముందుగా ఇటీవల మరణించిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే ది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని వెన్ను తట్టి ధైర్యం చెప్పి వారికి శక్తి మేరకు సహకరించేది కమ్యూనిస్టులేనన్నారు. మామిళ్ళ సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. టేకులపల్లి గ్రామ కార్యదర్శిగా చిలక రామ్ చంద్రు పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కంద సత్యం, ప్రజా సంఘాల నాయకుడు చిరంజీవి, మాదాసి నాగేశ్వరి, జువా వెంకటేశ్వర్లు, సత్యం, సోమయ్య, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే

కల్లూరు సెప్టెంబర్14(ప్రజా జ్యోతి): మండలపరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామపంచాయతీలో గల వీరబ్రహ్మేంద్ర కాలనీవాసులు ఏర్పాటు చేసిన గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే



రాగమయి,ఎస్సై షాకీర్ ప్రారంభించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులపై గణనాథుని దీవెనలు అందరిపై మెండుగా ఉండాలని మీ కోరికలు నెరవేరాలని కోరారు.విగ్నేశ్వరుని ఊరేగింపు జరిగేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని కమిటీకి తెలియజేశారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే రాగమయి,ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి లకు విఘ్నేశ్వరుని మేమొంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.పలు గణేష్ మండపాల్లో జరిగే పూజా కార్యక్రమాలు, అన్నదానాలు,అన్నప్రాసన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి భాగం నీరజా దేవి,ప్రభాకర్ చౌదరి,లక్కినేని కృష్ణ,లక్కినేని రమేష్,కంభంపాటి పుల్లాచారి, రామడుగు పురుషోత్తమా చారి, వాళ్లకుంట నరసింహారావు, సత్తెనపల్లి శ్రీరామా చారి,ఎల్లంకి సూర్యం,చింతోసు నాగభూషణాచారి,భూక్య శివ నాయక్,వెనిగళ్ళ నాగేశ్వరరావు, ముచ్చర్ల వేణుమాధవాచారి,శివాజీ పోతుగంటి తిరుమల చారి, కాలనీవాసులు మహిళలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరించింది.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు విమర్శ.

మచ్చా వీరయ్య,యర్రమనేని వెంకట నరసయ్యలకు ఘన నివాళులు.

ముదిగొండ సెప్టెంబర్14(ప్రజా జ్యోతి)

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మతోన్మాద బీజేపీ పార్టీ వక్రీకరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుల భాగం హేమంతరావు విమర్శించారు. సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలో గోకినేపల్లిలో మచ్చా వీరయ్య,యర్రమనేని వెంకటనరసయ్యల స్థూపాల వద్ద శుక్రవారం పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం ను,ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలీన దినోత్సవంను అధికారకంగా నిర్వహించకుండా ప్రజలను మోసం చేస్తూ,ప్రజా పాలన ముసుగులో కంటితుడుపు చర్య చేపట్టిందని ఆయన ధ్వజమెత్తారు.బారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాగిన తెలంగాణ సాయుధపోరాటం లో బీజేపీ పాత్ర లేదని,కావాలనే చరిత్రను బీజేపీ నాయకులు తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణ చరిత్రను,బీజేపీ మత పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు.సాయుధ పోరాటం గ్రామ, గ్రామన సాగిందని అనేక మంది కమ్యూనిస్టు యోధులు పోరాటంలో అశువులు బాశారని ఆయన చెప్పారు.అమరుల త్యాగ ఫలితమే జమిందార్,జాగిర్దారి వ్యవస్థలు రద్దయి,10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలకమైన పాత్ర పోషించిందన్నారు ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి పోటు ప్రసాద్,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మహ్మద్ మౌలానా,మండల కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు పయ్యావుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ అతిపెద్ద రియల్ ఎస్టేట్ టైమ్స్ ప్రాపర్టీ ఎక్స్‌పో

- హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ వేదికగా ప్రారంభం

ఖైరతాబాద్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి) :
హైదరాబాద్ అతిపెద్ద రియల్ ఎస్టేట్ టైమ్స్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2024ను శనివారం ఘనంగా ప్రారంభించారు నిర్వాహకులు. టైమ్స్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2024 నాల్గవ ఎడిషన్ సెప్టెంబర్14



నుంచి 15 వరకు హైదరాబాద్ లోని వైబ్రెంట్ ప్రాపర్టీలను ప్రదర్శించడానికి, గృహాలను కోరుకునేవారికి, పెట్టుబడిదారులకు అసమానమైన అనుభవాన్ని టైమ్స్ ప్రాపర్టీ అందిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. టైమ్స్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2024 రియల్ ఎస్టేట్ డెవలపర్‌లు, ఏజెంట్‌లకు తమ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించడానికి ,ప్రేక్షకులతో పరస్పర చర్చ చేయడానికి సమగ్ర వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ఈవెంట్ హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న రియల్ ఎస్టేట్ ఆస్తుల శ్రేణిని హైలైట్ చేయడమే కాకుండా నగరంలో పెట్టుబడి అవకాశాలను కూడా హైలైట్ చేస్తుందని పేర్కొన్నారు. మార్కెట్ ట్రెండ్‌లు, ఫైనాన్సింగ్ ఎంపికలపై సహకారం పొందడానికి పరిశ్రమ నిపుణులు, తోటి కొనుగోలుదారులు, పెట్టుబడిదారులతో సన్నిహితంగా ఉండే అవకాశాన్ని అందిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి వెంకట్ రవి, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, కార్తీక్ మహేంద్రకర్, రాజపుష్ప ప్రాపర్టీస్, పవన్ కుమార్ యెనుగా, హైనర్ హోమ్స్, ఐశ్వర్య, హైనర్ హోమ్స్, అవినాష్, అంకురా హోమ్స్, కీయా కార్వాంకర్, లాన్సమ్ , మహమ్మద్ గౌస్ అలీ, రాధేయ్ కన్‌స్ట్రక్షన్ వారు ఉన్నారు.

## స్మార్ట్ టీవీల విపణిలోకి సెల్లెకార్ గ్యాడ్జెట్స్

జూబ్లీహిల్స్, సెప్టెంబర్14(ప్రజాజ్యోతి) :
పెద్ద పరిమాణంలో ఉన్న ప్రీమియం స్మార్ట్ టీవీలను విడుదల చేయడానికి సెల్లెకార్ గ్యాడ్జెట్స్ లిమిటెడ్ సిద్ధంగా ఉందని సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ రవి అగర్వాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినూత్న సాంకేతిక పరిష్కారాలలో ముందుంటున్న సెల్లెకార్, లగ్జరీ హోమ్ ఎంటర్టైన్మెంట్‌ను కొత్తగా నిర్వచించేలా తన ప్రీమియం స్మార్ట్ టీవీల శ్రేణిని త్వరలో ప్రారంభించనున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మెట్రో నగరాల్లోని వినియోగదారుల అభిరుచులను దృష్టిలో పెట్టుకుని, ఈ కొత్త మోడళ్లను 75, 86, 98 అంగుళాల పరిమాణాల్లో విడుదల చేయనున్నామని పేర్కొన్నారు. ఈ స్మార్ట్ టీవీలు ఆధునిక



సాంకేతికతతో పాటు అద్భుతమైన శైలిని కలగలిపి, వినోదం అనుభవాన్ని కొత్తస్థాయికి తీసుకెళ్తాయని, ప్రతి మోడల్ మీ లివింగ్ రూమ్‌లో 4కె క్రిస్టల్ క్లియర్ పిక్చర్స్, అద్భుతమైన సౌండ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయని తెలిపారు. ప్రీమియం స్మార్ట్ టీవీ మార్కెట్లో అడుగు పెట్టడం ద్వారా నాణ్యతకు వినూత్నతకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సెల్లెకార్ గ్యాడ్జెట్స్ లిమిటెడ్ అధునాతన డిజైన్ సాంకేతికతను కలగలిపి, తన ప్రీమియం స్మార్ట్ టీవీల శ్రేణిని విడుదల చేసి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో తన మార్కును నిలుపుకుంటోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పొలం విషయంలో గొడవపడ్డ వ్యక్తిపై కేసు నమోదు

బషీరాబాద్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలం వాల్యా నాయక్ తండ గ్రామానికి చెందిన చౌహాన్ రాము నాయక్ తండ్రి లచ్చునాయక్, వయసు 62 సంవత్సరాలు మరియు అదే గ్రామానికి చెందిన చౌహాన్ బీమ్లు నాయక్ తండ్రి లచ్చునాయక్, వయసు 60 సంవత్సరాలు. వీరు ఇరువురు అన్నదమ్ములు పొలం విషయంలో చిన్న గొడవ పడి మరియు ఇరువురు కుటుంబ సభ్యులు గ్రామంలో గొడవ పడిన విషయంలో చావన్ రాము నాయక్ ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేయడమైనది ఎస్ఐ గఫార్ తెలిపారు.

## 20న తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

## హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ధ సంస్థనే

మొదటిపేజీ తరువాయి..




రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబోతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..' తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. దీనిపై కొంత మంది న్యాయస్థానాలకు సైతం వెళ్లారు. హైడ్రా చట్టబద్ధమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటివి ఎన్నో ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే ఏర్పాటయ్యాయి. అక్టోబర్ లోపు హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది. త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి. వాల్టా, మున్సిపల్, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు సైతం హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని చెప్పారు.

## దిగుమతి సుంకం పెంపు

మొదటిపేజీ తరువాయి..

నిరాశ చెందారు. దీంతో కొత్తగా పంట సాగు చేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపిందని మంత్రి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు అధిక ధర అందించి రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు లాభసాటిగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి చెప్పారు. కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తిరిగి విధించి దేశీయ పామాయిల్ రైతులను ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మలతోపాటు ఆయిల్‌పామ్ రైతులు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి చొరవతో ఈనెల13న కేంద్రం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం 5.5 నుంచి 27.5 శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. యిల్‌పామ్ గెలల ధర రూ.1500 నుంచి రూ.1700 వరకు పెరిగితే టన్ను రూ.16,500 దాటే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44,400 ఎకరాల్లో పామాయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్‌పామ్ గెలల దిగుబడి వస్తుందన్నారు. ఈ దిగుమతి సుంకం పెంపుదల 9,366 మంది ఆయిల్‌పామ్ రైతులకు అదనంగా లబ్ది చేకూరే అవకాశం ఉందని చెప్పారు. పామాయిల్ దిగుమతిపై కేంద్రానికి ఏడాదికి రూ.80 వేల కోట్లు విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడంతో దేశంలో, తెలంగాణలో పామాయిల్ రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. అంతేకాకుండా గెలల ధరల పెరుగుదలతో కొత్త రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుందన్నారు.



### ముగిసిన సీతారాం ఏచూరి
## తుదివీడ్కోలు

మొదటిపేజీ తరువాయి..

భౌతికకాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు కుటుంబ సభ్యులు, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించేందుకు తరలివచ్చారు. ప్రముఖ చరిత్రకారిణి ప్రొఫెసర్ రొమిల్లా థాపర్, కాంగ్రెస్ నాయుకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. ధ్యాహ్నం 3 గంటలకు ఎకెజి భవన్ నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగించారు. యిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. సాయంత్రం 4 గంటల వరకు జెఎన్‌యులో నివాళులర్పించే కార్యక్రమం కొనసాగింది. ఆ తరువాత ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసానికి తరలించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని విరాళంగా ఇవ్వడానికి ముందు పొలిట్ బ్యూరో సభ్యులు తుది వీడ్కోలు పలికారు.



## గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఫోకస్ చేసింది. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల ఎమ్మెల్యేలు, నేతలతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చనిపోయిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని చర్చించారు. ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో మొత్తం 5 అంశాలపై చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గల్ఫ్ కార్మికుల కమిటీలో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఈ కమిటీలో సభ్యులుగా నియమించాలని.. ఈ మేరకు జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహించడంపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సెప్టెంబర్ 20 నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో కళాశాలలో చదవాలని అనుకునే వారికి వందశాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇచ్చేలా సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు సైతం రూ. 1 లక్ష ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని సూచించింది. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2 , 2014 లేదా ఎప్పటినుంచి తీసుకోవాలనే దానిపై కమిటీలు పలు సూచనలు చేశాయి. గల్ఫ్ లో మృతి చెందిన వేములవాడ నియోజకవర్గానికి చెందిన 2 కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని పలువురు ఎమ్మెల్యేలు సైతం సూచించారు. ఇటీవల సింగపూర్, మలేషియాలలోని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా.. టీపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్ లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయి. సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకి వస్తాయని కొందరు బదులిచ్చారు. తెలంగాణ లో 150 ట్రెడ్ లైసెన్స్ మన్ పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయి. టాంటం, న్యాక్, సెట్విన్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని, ఇకపై అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటివరకూ గల్ఫ్ కార్మికులు ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని ఇక్కడికి రప్పించడానికి 7 రోజులకు పైగా పడుతోందని.. కనీసం 48 గంటల్లో డెడ్ బాడీ వచ్చేలా చూడాలని కోరారు. కేరళ రాష్ట్రంలో దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ ఉందని, వారి పాలసీని అధ్యయనం చేయాలని సమావేశంలో చర్చించారు. కేరళలో గల్ఫ్ కార్మికుల ద్వారా జీడీపీకి చాలా వస్తుందని తెలంగాణలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967